RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18
సంచిక : 92
Vol : 18
Issue : 92

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, బుధవారం 3 జూన్ 2026
Karimnagar, Wednesday 3 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859



## తెలంగాణ సమాజం
# రాచరికాన్ని సహించదు

- ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో పెత్తనం కాదు
- ఇకనుంచి నిరంతరం కొలువులు ప్రకటిస్తాం...
- అన్నివర్గాల అభివృద్ధే మా ప్రభుత్వ లక్ష్యం
- దేశంలోనే తెలంగాణను నెం.1గా నిలబెడుతాం
- రాష్ట్ర అవతరణ వేడుకల్లో సీఎం కీలక ప్రకటనలు

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం వేళ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పారు. రాష్ట్రంలో ఇకపై నిరంతరం కొలువుల జాతర కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా అత్యంత పారదర్శక విధానంలో 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించిన సీఎం.. ఈ నెలలోనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మరిన్ని కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల కాబోతున్నాయని ప్రకటించారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, కాలుష్య నియంత్రణ మండలి (గ్రూప్‌డీ), అటవీశాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్లు ఇస్తామని, అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(మిగతా 2లో...)



## సుప్రీం కోర్టు
# చారిత్రాత్మక తీర్పు

- కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు అర్హులే..
- వివాహం పేరుతో వారి హక్కులను కాలరాయలేం
- ఈ విషయంలో గతంలో హైకోర్టుల్లో భిన్న తీర్పులు
- తేరదించిన అత్యున్నత న్యాయస్థానం

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : "పెళ్లయినంత మాత్రాన కూతురు పరాయిది అయి పోదు.. కొడుకులకు వర్తించే హక్కులు కుమార్తెలకూ సమానంగా వర్తిస్తాయి!" అంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. కారుణ్య నియామకాలు, ప్రభుత్వ లైసెన్సుల బదిలీల విషయంలో 'కుటుంబం' నిర్వచనం నుంచి వివాహిత కుమార్తెలను (పెళ్లయిన కూతుళ్లను) మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చి చెప్పింది. ఈ మేరకు గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదాస్పద తీర్పులను సుప్రీంకోర్టు పూర్తిగా పక్కనపెట్టింది. ఈ సంచలన తీర్పు వెనుక ఓ కన్నకూతురి కన్నీటి పోరాటం, బాధ్యతగల సోదరి ఆవేదన దాగున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కుల్సుమ్ నిషా అనే మహిళ, తన వివాహం జరిగిన తర్వాత కూడా

(మిగతా 2లో...)



## గ్రామాలకు
# డిజిటల్ శోభ

- గ్రామాల్లో ఇంటర్‌నెట్‌కు కొత్త కార్పొరేషన్..
- మండల కేంద్రాల నుంచి హైస్పీడ్ నెట్
- తొలి విడతగా 3 లక్షల కనెక్షన్లు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణలోని పల్లెపల్లెకూ హైస్పీడ్ డిజిటల్ నెట్‌వర్క్‌ను అనుసంధానం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విప్లవానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమెండెడ్ భారత్ నెట్ పథకంలో భాగంగా.. తెలంగాణ రూరల్ ఇంటర్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీఆర్ఐఐసీఎల్)ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

(మిగతా 2లో...)




2లో

# రోత రాతలు!

ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) (పీపుల్స్ డైరీ)

- జర్నలిస్టు వృత్తికే మచ్చతెస్తున్న కొందరు
- నిజాయితీ గల అధికారులే టార్గెట్..
- అడిగింది ఇవ్వకపోతే తప్పుడు రాతలు....
- విలేకరుల ముసుగులో కొందరు అక్రమ వసూళ్లు
- మనోవేదనకు గురవుతున్న అధికారులు...
- చట్టపరమైన చర్యలకు డిమాండ్...



2వ పేజీలో..

# గణపతి.. ఇదేం గతి!

- ఖిల్లా వరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలీ లో భూ బాగోతం
- ఓ ఎడ్యుకేషనల్ సొసైటీ భూమి అక్రమ అమ్మకాలు
- సొసైటీలో తోటి వారికి తెలియకుండానే అమ్మకాలు జరిపిన ఘనుడు
- కోట్ల రూపాయల భూమిని కొనుగోలు చేసిన అమాయకులు
- ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్లు లేకుండానే భూ రిజిస్ట్రేషన్
- సొసైటీ బాధ్యులు లేకుండానే రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు
- ఆ సర్వే నంబర్ భూమిలో ఎకరంపై చిలుకు రిజిస్ట్రేషన్
- తప్పుడు రిజిస్ట్రేషన్ అంటూ ప్రచారంతో మల్లగుల్లాలు
- కోట్లు పోసి కొనుగోలు చేసిన భూమిలో వివాదం
- గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేశారంటూ ప్రచారం

పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్

## మారిన పిల్లల ఆరోగ్య
# స్థితిగతులు

వెల్లడించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6



- తెలంగాణ గ్రామీణ పిల్లల్లో పోషకాహార లోపం
- పట్టణ ప్రాంత చిన్నారుల్లో స్థూలకాయం...
- గతంలో పోల్చితే మెరుగుపడిన ఆహార లభ్యత
- ప్రతి నలుగురిలో ఒకరికి పోషకాహార లోపం
- జంక్ ఫుడ్‌తో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం

2వ పేజీలో...

## చెరువుల గుండెల్లో
# జేసీబీల గర్జనలు

2లో



గణపురం (పీపుల్స్ డైరీ)

- గణపురం మండలంలో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు...?
- అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు దందా
- ట్రాక్టర్లతో మట్టి తరలింపు.. దెబ్బతింటున్న గ్రామీణ రహదారులు
- అనుమతుల ముసుగులో హద్దులు దాటుతున్న మాఫియా...!
- రాత్రివేళల్లో మోతమోగుతున్న జేసీబీలు
- చెరువుల అస్తిత్వానికే ముప్పు
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు...!

# తెలంగాణ సమాజం రాచరికాన్ని సహించదు

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ భావోద్వేగంతో ప్రసంగాన్ని ప్రారంభించిన సీఎం.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ 30 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, అమలు చేసిన సంక్షేమ పథకాల విజయాలను ప్రజల ముందుంచారు. దశాబ్దాల తెలంగాణ కల సాకారం కావడానికి నాడు అచంచల నిర్ణయం తీసుకున్న యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టుకనీది, చావునీది.. బతుకంతా దేశానిది అన్న ప్రజాకవి కాళోజీ



నారాయణరావు మాటలను గుర్తుచేస్తూ.. ఆయన స్ఫూర్తితోనే రాష్ట్ర హితం కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్నామని చెప్పారు.

అధికారం అనేది ఎవ్వరికీ శాశ్వతం కాదన్న సత్యాన్ని తాము నమ్ముతామని రాచరికాన్ని లేదా కొందరి పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ సహించదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వమంటే నలుగురి చేతుల్లో ఉండే పవర్ కాదని ప్రజల ఆశలను నెరవేర్చే వేదిక అని అన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించామని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందిస్తూ.. జూనియర్ కాలేజీ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరించామని గుర్తుచేశారు.

రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ.. అన్నదాతలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ విజన్ 2047 ముఖ్య ఉద్దేశమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో రైతుకు రూ.2 లక్షల చొప్పున.. మొత్తం రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి 25 లక్షల మంది రైతులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించామని వివరించారు. రైతు భరోసా కింద ఇప్పటివరకు రూ.27,529 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తూనే సౌరశక్తి పంప్‌సెట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో 2025-26 నాటికి రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి నమోదైందని సగర్వంగా ప్రకటించారు. దీంతో పాటు రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# 'సుప్రీం' చారిత్రాత్మక తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

అదే గ్రామంలో ఉంటూ తన తల్లికి అండగా నిలిచింది. తల్లి నడుపుతున్న రేషన్ (చౌక ధరల) దుకాణం నిర్వహణలో చురుగ్గా పాలుపంచుకుంది. అయితే, తల్లి హఠాన్మరణం చెందడంతో, ఆ కుటుంబం రోడ్డున పడింది. దివ్యాంగురాలైన ఒక సోదరితో సహా, తన చెల్లెళ్ల బాధ్యత అంతా కుల్సుమ్ నిషా భుజాన పడింది.

ఆ కుటుంబానికి జీవనాధారమైన చౌక ధరల దుకాణం లైసెన్స్‌ను కారుణ్య ప్రాతిపదికన తన పేరు మీద బదిలీ చేయాలని ఆమె అధికారులకు దరఖాస్తు చేసుకుంది. కానీ, యంత్రాంగం ఆమెకు పెద్ద షాక్ ఇచ్చింది. యూపీ ప్రభుత్వం 2019లో తెచ్చిన జీవో ప్రకారం 'కుటుంబం' నిర్వచనంలో పెళ్లయిన ఆడపిల్లలకు చోటు లేదని, అందువల్ల లైసెన్స్ ఇవ్వడం కుదరదని దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించినా అక్కడ కూడా చుక్కెదురు కావడంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

హైకోర్టుల మధ్య భిన్న తీర్పులు.. తెరదించిన సుప్రీంకోర్టు!

ఈ వ్యవహారంలో గతంలో దేశంలోని వివిధ హైకోర్టులు భిన్నమైన తీర్పులు ఇచ్చాయి. 2015లో విమల్ శ్రీవాస్తవ కేసులో అలహాబాద్ హైకోర్టు వివాహిత కుమార్తెలను మినహాయించడం తప్పు అని చెప్పినప్పటికీ.. ఆ తర్వాత 2021 (కుసుమలత), 2023 (సైదా బేగం) కేసుల్లో అదే హైకోర్టు డివిజన్ బెంచ్ భిన్నంగా తీర్పునిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను సమర్థించింది. అయితే, బొంబాయి హైకోర్టు (2014 రంజనా మురళీధర్ కేసు), గుజరాత్ హైకోర్టులు మాత్రం వివాహిత కుమార్తెలను మినహాయించడం రాజ్యాంగంలోని అధికరణలు 14, 15, 19(1)(గ్ర) ల ప్రకారం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అని స్పష్టం చేశాయి.

ఈ భిన్నమైన వాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరధేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన విరుద్ధ తీర్పులను రద్దు చేసింది. బొంబాయి హైకోర్టు అభిప్రాయంతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు ప్రకటించింది. "సైదా బేగం కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైన చట్టాన్ని నిర్దేశించలేదు" అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

పెళ్లనే నెపంతో హక్కులు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం!



"ఈ కేసులోని ఆధారాలను బట్టి కుల్సుమ్ నిషా వివాహం తర్వాత కూడా తల్లికి సాయంగా ఉంటూ, ఆమె మరణానంతరం దివ్యాంగురాలైన సోదరి బాధ్యతలు స్వీకరించిందని స్పష్టమవుతోంది. కేవలం ఆమె 'వివాహిత కుమార్తె' అనే ఒకే ఒక్క కారణంతో దరఖాస్తును తిరస్కరించడం రాజ్యాంగబద్ధంగా చెల్లని కారణం. వివాహిత కుమారులు కారుణ్య నియామకాలకు అర్హులైనప్పుడు, కుమార్తెలను ఏ ప్రాతిపదికన నిరాకరిస్తారు?" అని ధర్మాసనం ఘాటుగా ప్రశ్నించింది.

# మారిన పిల్లల ఆరోగ్య స్థితిగతులు

- తెలంగాణ గ్రామీణ పిల్లల్లో పోషకాహార లోపం
- పట్టణ ప్రాంత చిన్నారుల్లో స్థూలకాయం...
- గతంలో పోల్చితే మెరుగుపడిన ఆహార లభ్యత
- ప్రతి నలుగురిలో ఒకరికి పోషకాహార లోపం
- జంక్ ఫుడ్‌తో చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం
- వెల్లడించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహార లభ్యత విషయంలో గత ఐదేళ్ల కాలంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. గతంతో పోలిస్తే రాష్ట్రంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి తీవ్రమైన శారీరక రుగ్మతలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వ పౌష్టికాహార సరఫరా పథకాలు, సరైన సమయానికి అందుతున్న రోగనిరోధక టీకాలు, గర్భిణీలు, బాలింతల సంరక్షణ చర్యల వల్లే ఈ అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని నివేదిక విశ్లేషించింది.

నివేదికలోని అధికారిక గణాంకాల ప్రకారం.. తెలంగాణలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో ఎదుగుదల లోపం రేటు గత సర్వేలో 33.1 శాతంగా ఉండగా.. తాజా సర్వే నాటికి అది 27 శాతానికి పడిపోయింది. అలాగే తీవ్ర పోషకాహార లోపంగా పరిగణించే వేస్టింగ్ తీవ్రత 21.7 శాతం నుంచి 16.9 శాతానికి తగ్గింది. పిల్లల్లో ప్రాణాంతకంగా మారే సివియర్ వేస్టింగ్ సమస్య ఏకంగా సగానికి సగం తగ్గి 8.5 శాతం నుంచి 3.9 శాతానికి చేరుకోవడం విశేషం. బరువు తక్కువగా ఉండే పిల్లల సంఖ్య కూడా 31.8 శాతం నుంచి 27.8 శాతానికి పడిపోయింది. దేశంలోని పెద్ద రాష్ట్రాలైన బిహార్, జార్ఖండ్, అస్సాంలతో పోలిస్తే తెలంగాణ పౌష్టికాహార విభాగంలో ఎంతో మెరుగైన పనితీరును కనబరిచింది. అయితే కేరళ, సిక్కిం, గోవా వంటి రాష్ట్రాలతో పోటీ పడాలంటే తెలంగాణ మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఇదిలా ఉండగా.. పోషకాహార లోపం ఇప్పటికీ ఒక పెద్ద ప్రజారోగ్య సవాలుగానే మిగిలి ఉందని నివేదిక హెచ్చరిస్తోంది. నేటికీ తెలంగాణలో 27 శాతం మంది పిల్లలు ఎదుగుదల లోపంతో, 27.8 శాతం మంది తక్కువ బరువుతో బాధపడుతున్నారు. అంటే రాష్ట్రంలో ప్రతి నలుగురిలో ఒక చిన్నారి సరైన పౌష్టికాహారం అందక ఇబ్బంది పడుతోంది. ప్రస్తుతం తెలంగాణ సమాజం చిన్నారుల విషయంలో డబుల్ బర్డెన్ ఎదుర్కొంటోందని వైద్యులు చెబుతున్నారు. ఒకవైపు గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపం కనిపిస్తుంటే.. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో అధిక పోషకాహారం, ఊబకాయం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల ఆహార అలవాట్లలో ప్రమాదకరమైన మార్పులు వచ్చాయని వైద్యులు పేర్కొంటున్నారు. పసిపిల్లలు సైతం పండ్లు, కూరగాయలు, విటమిన్లు కలిగిన సహజ ఆహారాన్ని పక్కనపెట్టి ప్యాకెట్లలో లభించే అల్ట్రా-ప్రాసెస్డ్, జంక్ ఫుడ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. దీనివల్ల వారిలో రోగనిరోధక శక్తి తగ్గి తరచూ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నారన్నారు. చిన్నతనంలో వచ్చే ఇటువంటి ఎదుగుదల లోపాల వల్ల చిన్నారుల శారీరక ఎదుగుదలే కాకుండా.. మానసిక వికాసం, ఆలోచనా శక్తి, నేర్చుకునే సామర్థ్యాలు కూడా దెబ్బతింటాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బాల్యంలో కుంగుబాటుకు గురైన పిల్లలు భవిష్యత్తులో పాఠశాలల్లో రాణించలేరని.. తద్వారా పెద్దయ్యాక వారి సంపాదన సామర్థ్యం కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# చెరువుల గుండెల్లో జేసీబీల గర్జనలు...!

- గణపురం మండలంలో యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు...?
- అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు దందా
- ట్రాక్టర్లతో మట్టి తరలింపు.. దెబ్బతింటున్న గ్రామీణ రహదారులు
- అనుమతుల ముసుగులో హద్దులు దాటుతున్న మాఫియా...!
- రాత్రివేళల్లో మోతమోగుతున్న జేసీబీలు
- చెరువుల అస్తిత్వానికే ముప్పు
- ఫిర్యాదులు చేసినా స్పందించని అధికారులు...!

**గణపురం, జూన్ 2 (పీపుల్స్ డైరీ):** ఒకప్పుడు పచ్చని పంటలకు జీవనాధారంగా నిలిచిన చెరువులు నేడు మట్టి మాఫియా కబంధహస్తాల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. గణపురం మండలంలోని పలు గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగులను లక్ష్యంగా చేసుకుని భారీ ఎత్తున అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జేసీబీల గర్జనలతో చెరువుల గర్భాన్ని చీల్చేస్తూ, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న దృశ్యాలు స్థానికులను కలవరపెడుతున్నాయి. అనుమతుల పేరుతో మొదలైన తవ్వకాలు హద్దులు దాటి చెరువుల సహజ స్వరూపాన్ని ధ్వంసం చేస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అర్ధరాత్రి ప్రారంభమైన మట్టి దందా ఉదయం వరకు కొనసాగుతోందని, ట్రాక్టర్ల రాకపోకలతో గ్రామ రహదారులు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెరువుల గట్టులు బలహీనపడటంతో వర్షాకాలంలో ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో పదేపదే ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత శాఖలు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మట్టి మాఫియా మరింత రెచ్చిపోతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు చెరువుల నుంచి తరలిస్తున్న మట్టి వ్యాపారం కోట్ల రూపాయల దందాగా మారిందనే చర్చ మండలంలో జోరుగా సాగుతోంది. ప్రజా సంపదను కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకుంటున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. చెరువులు నిండితేనే వ్యవసాయం, భూగర్భ జలాలు, పశు సంపదకు ప్రయోజనం ఉంటుందని, అలాంటి జలవనరులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెబుతున్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని, మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే రానున్న రోజుల్లో చెరువుల ఆనవాళ్లు కూడా కనిపించని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

### "చెరువులు కాపాడండి -భవిష్యత్‌ను రక్షించండి"

మట్టి కోసం చెరువులను తవ్వేస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. చెరువుల సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాలకు డిజిటల్ శోభ

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర టెలీకమ్యూనికేషన్ల శాఖ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన భాగస్వామ్యంతో ఈ నూతన సంస్థ పనిచేయనుంది.

నిబంధనల్లో కొన్ని కీలక వెసులుబాట్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి భారీ నిధులను ఆమోదించింది. కార్పొరేషన్ నిర్వహణ, విద్యుత్ బిల్లులు, ఇతర సాంకేతిక అవసరాల కోసం ఏటా రూ.260 కోట్ల చొప్పున.. రాబోయే పదేళ్ల కాలానికి గానూ మొత్తం రూ.2600 కోట్ల భారీ నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

దీంతో పాటు భారత్ నెట్ ఉద్యమీ ప్రోగామ్ కింద తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీని మరింత వేగవంతం చేసేందుకు కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా తొలి విడతలోనే రాష్ట్రంలోని పల్లెటూళ్లలో 3 లక్షల గృహాలకు ఉచిత ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. ఒక్కో కనెక్షన్‌కు రూ.10వేల చొప్పున మొత్తం రూ.300 కోట్లను కేంద్రం భరించనుంది. గతంలో నిర్మించిన భారత్ నెట్ ఫేజ్-1, 2 నెట్‌వర్క్‌లను అత్యాధునికంగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ఇప్పటివరకు కనెక్టివిటీ లేని మారుమూల గ్రామాలకు ఇంటర్‌నెట్ సదుపాయం కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం ఉన్న టీ-ఫైబర్ జిల్లా, మండల కేంద్రాల వరకే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తుండగా.. కొత్తగా ఏర్పాటైన టీఆర్‌ఐబీసీఎల్ మండల కేంద్రాల నుండి చివరి గ్రామ స్థాయి వరకు ఇంటర్నెట్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లి దాని నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించనుంది.

# గణపతి ఇదేం గతి

- ఖిల్లా వరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలీ లో భూ బాగోతం
- ఓ ఎడ్యుకేషనల్ సొసైటీ భూమి అక్రమ అమ్మకాలు
- సొసైటీలో తోటి వారికి తెలియకుండానే అమ్మకాలు జరిపిన ఘనుడు
- కోట్ల రూపాయల భూమిని కొనుగోలు చేసిన అమాయకులు
- ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్లు లేకుండానే భూ రిజిస్ట్రేషన్
- సొసైటీ బాధ్యులు లేకుండానే రిజిస్ట్రేషన్ చేసిన అధికారులు
- ఆ సర్వే నంబర్ భూమిలో ఎకరంపై చిలుకు రిజిస్ట్రేషన్
- తప్పుడు రిజిస్ట్రేషన్ అంటూ ప్రచారంతో మల్లగుల్లాలు
- కోట్లు పోసి కొనుగోలు చేసిన భూమిలో వివాదం
- గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేశారంటూ ప్రచారం

**పీపుల్స్‌డైరీ ప్రతినిధి, వరంగల్ :** ఖిల్లా వరంగల్ మండలం తిమ్మాపూర్ హవేలీ గ్రామ శివారులో ఓ ఎడ్యుకేషన్ సంస్థ సొసైటీకి కేటాయించిన భూమిని ఇతర డైరెక్టర్లకు తెలియకుండా అమ్మకాలు జరిపారని విశ్వసనీయ సమాచారం. ఓ సర్వే నంబర్‌లో దాదాపు ఎకరం 17 గుంటల భూమిని గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు జరిపారు. సొసైటీకి సంబంధించిన వ్యక్తులకు ఎవరికి తెలియకుండా కోట్ల రూపాయల భూమిని అధికారులు ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారనే వాదనలు వెలువడుతున్నాయి. కేవలం సొసైటీ సదరు భూమిపై సేవలు చేస్తూ అందుకు సంబంధించిన లావాదేవీలు సంస్థ అభివృద్ధికి కేటాయించాల్సిన భూమిని అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకున్నారు. ఇక కొనుగోలు చేసిన వ్యక్తుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కోట్ల రూపాయల భూమిని కొనుగోలు చేసి ప్లాట్లుగా విభజించి అమ్మకాలు జరిపే క్రమంలో సొసైటీ డైరెక్టర్లు ఎలా వచ్చి గొడవలకు దారి తీస్తారో అనే భయంతో కొనుగోలుదారులు జంకుతున్నారు.

**సొసైటీ పేరుతో చక్రం తిప్పుతున్న చైర్మన్**
**ఆధారాలతో పూర్తి వివరాలు రేపటి సంచికలో...**

# రోత రాతలు!

- జర్నలిస్టు వృత్తికే మచ్చతెస్తున్న కొందరు
- నిజాయితీ గల అధికారులే టార్గెట్..
- అడిగింది ఇవ్వకపోతే తప్పుడు రాతలు....
- విలేకరుల ముసుగులో కొందరు అక్రమ వసూళ్లు
- మనోవేదనకు గురవుతున్న అధికారులు...
- చట్టపరమైన చర్యలకు డిమాండ్...

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** సమాజంలో అన్యాయాలను ఎండగట్టాల్సిన పత్రికా రంగం.. కొందరు స్వార్థపరుల చేతుల్లో చిక్కి భ్రష్టు పడుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సమాజానికి నాల్గవ స్తంభంగా నిలవాల్సిన జర్నలిజం వృత్తిని... కొందరు విలేకరులు తమ స్వలాభం కోసం, బ్లాక్‌మెయిలింగ్‌కు ఆయుధంగా వాడుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో నీతి, నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వ అధికారులను టార్గెట్ చేస్తూ, వారిపై తప్పుడు కథనాలు అల్లుతూ సమాజంలో లంచగొండులుగా చిత్రీకరించేందుకు తెగబడుతున్నారు.

### మేము గీసిందే గీత.. రాసిందే రాత?

ప్రభుత్వ కార్యాలయాలే కేంద్రంగా కొందరు విలేకరులు తమ అక్రమదందాకు తెరలేపారు. నేను రాసిందే రాత.. నేను గీసిందే గీత.. మేము ఏది రాసినా అధికారికి ఇబ్బందులు తప్పవు అంటూ ప్రగల్భాలు పలుకుతూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తాము అడిగినంత ముడుపులు ఇస్తే ఒక లెక్క.. ఇవ్వకపోతే తప్పుడు వార్తలతో పరువు తీస్తామంటూ బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడుతున్నారు. తామేదో దమ్మున్న విలేకరులం అని చెప్పుకుంటూ, కనీస ఆధారాలు లేని బూటకపు కథనాలతో అధికారులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నారు.

### నీతిగా పనిచేసే వారికి తప్పని మానసిక క్షోభ

అక్రమాలకు లొంగకుండా, నిబంధనల ప్రకారం పనిచేసే అధికారులే ఈ తరహా విలేకరుల ప్రధాన టార్గెట్ అవుతున్నారు. లంచాలకు లొంగని అధికారులపై కక్షగట్టి, వారు ముడుపులు తీసుకున్నట్లుగా కల్పిత వార్తలు సృష్టిస్తున్నారు. దీనివల్ల నిజాయితీ గల అధికారులు సమాజంలో, కుటుంబంలో తలదించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. విధి నిర్వహణలో నిఖార్సుగా వ్యవహరించే అధికారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఈ జర్నలిజం సాగుతోంది.

జర్నలిజం ముసుగులో సాగుతున్న ఈ అక్రమ వసూళ్ల దందాపై ప్రజలు, మేధావుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రెస్ కార్డులు పెట్టుకుని తిరుగుతూ, అధికారులను బెదిరించే ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పత్రికా స్వేచ్ఛ అనేది నిజాలను నిర్భయంగా సమాజానికి చెప్పడానికే కానీ, అధికారులను భయపెట్టి డబ్బులు వసూలు చేయడానికి కాదు. నిజాయితీ గల జర్నలిస్టులు సైతం ఇలాంటి విలేకరుల వల్ల తమ వృత్తికి మచ్చ వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మామునూరు నాలుగో బెటాలియన్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ బెటాలియన్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలను సాకారం చేస్తూ, 2014 జూన్ 2న 57 ఏళ్ల ఉద్యమం ముగిసింది. తెలంగాణ అవతరణ రోజు మనందరికీ చాలా ముఖ్యమైనది. మన స్వంత ప్రత్యేక రాష్ట్రం కావాలనే మన కల సాకారం అయిన రోజు ఇది. రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు లాంటివారు కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి వ్యవసాయం, విద్య, పారిశ్రామిక, ఐటీ రంగాలలో అద్భుతమైన పురోగతి సాధించామని ఇది తెలంగాణ ప్రజల కృషికి నిదర్శనమని తెలియజేసారు. మన రాష్ట్ర అభివృద్ధి, బాధ్యత మన భుజాలపై ఉంది. రాబోయే సంవత్సరాల్లో మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ బాలయ్య, వీరన్న, రాజేందర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్,రవి, సర్వర్,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, కృష్ణ అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది, మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు.



# పంట అవశేషాలను తగులబెట్టకుండా యువతకు అవగాహన కార్యక్రమం



**కమలాపూర్ జూన్ 2( పీపుల్స్ డైరీ):** కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక యువతకు పంట అవశేషాలను (క్రాప్ రెసిడ్యూల, తగులబెట్టడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పంట అవశేషాల దహనం వల్ల భూమిలోని పోషకాలు, సేంద్రియ పదార్థాలు, పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు (ఫ్రెండ్లీ మైక్రోబ్స్),నశించి నేల సారవంతత తగ్గుతుందని వివరించారు.అలాగే పంట అవశేషాలను తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని తెలియజేశారు. పంట అవశేషాలను కంపోస్టింగ్, మల్చింగ్ వంటి పర్యావరణ హిత పద్ధతుల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక యువత తమ గ్రామంలోని రైతులకు పంట అవశేషాల దహనం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని కోరారు. రైతులు పంట అవశేషాలను తగులబెట్టకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించి నేల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొని, తమ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చారు.

**వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాలు**

వరి కొయ్యల వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం క్షీణించి మంటల వల్ల నేలలోని నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు కాలిపోతాయి. వానపాములు, బ్యాక్టీరియా, శిలీంద్రాల వంటి నేల జీవకోటి నశించి నేల సారవంత దెబ్బతింటుంది. భారీ వాయు కాలుష్యం కార్బన్ మోనాక్సైడ్, మిథేన్, నైట్రోజన్ డయాక్సైడ్ వంటి హానికరమైన వాయువును విడుదల వుతాయి. ఇది శ్వాసకోశ, ఆస్తమా, కంటి సమస్యలను కలిగిస్తుంది. పొలాలలో ఆకస్మికంగా మంటలు చెలరేగి చాలాచోట్ల రైతులు ప్రాణాలు కోల్పోయారు. మంటల వల్ల ఏర్పడే దట్టమైన పొగ గాలి నాణ్యతను తగ్గిస్తుందని, పర్యావరణ సమస్యలు కలిగిస్తుందని, పంటవేర్లను తగలబెట్టకూడదని గూడూరు యువతకు వ్యవసాయాధికారి ఏ ఈఓ ప్రశాంత్ అవగాహన కల్పించారు.

# ఐటీడీఏ లో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలు



**ఏటూరు నాగారం జూన్ 2(పీపుల్స్ డైరీ)** :తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంబరాల సందర్భంగా, మంగళవారం ఐటీడీఏలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దానికి ముందు, యూనిట్ అధికారులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలకు నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందితో ముచ్చటించి, అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తరువాత కార్యాలయ భవనంలోని యూనిట్ అధికారుల గదులు మరియు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ వింగ్, పెసా వింగ్, ఎల్.టీ.ఆర్ వింగ్, మెడికల్ ఆ హెల్త్ వింగ్, టీజీఎండీసీ వింగ్, ఎడ్యుకేషన్ వింగ్, పీఎంఆర్‌సీ వింగ్, ఇంజనీరింగ్ వింగ్ మొదలైన సిబ్బంది హాళ్లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్(టీడబ్ల్యు) డి. జనార్దన్, స్టాటిస్టికల్ ఆఫీసర్/అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. రాజ్‌కుమార్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆ హెల్త్ ఆఫీసర్(ఎ) డా. కె. క్రాంతి, డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయం, ఎస్‌డిసి ఎ. అనిల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం కె. లింగు, ఆఫీస్ మేనేజర్ వి. శ్రీనివాస్, అకౌంట్స్ మేనేజర్ కె. నర్సింగ్, పిఇఎస్ఎ కోఆర్డినేటర్ కె. ప్రభాకర్, జియాలజిస్ట్ క్యూ. కిషోర్, బాలికా అభివృద్ధి అధికారి శ్రీమతి పి. సుగుణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీమతి శ్యామలత, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వాగ్మా, ఎన్‌హెచ్ఎం ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్. మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**హసన్ పర్తి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్ పర్తి మార్కండేయ గుడి గాంధీ విగ్రహం ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మారం తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు, మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువకులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలు, బలిదానాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్షలాది మంది ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదానికి పార్టీ జాతీయ నాయకత్వం విశేష కృషి చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మాజీ కేంద్ర మంత్రి సుష్మ స్వరాజ్ సంపూర్ణ మద్దతు ప్రకటించి పార్లమెంట్‌లో బలమైన వాదనలు వినిపించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, తాళ్ల రమేష్, చకిలం రాజేశ్వరరావు, దాసరి రాజు, జీల సురేష్ యాదవ్, దాది మధుసూదన్, పెద్దమ్మ నాగరాజు, గంట సత్యం, చల్లూరి శంకర్, ఆర్మీ శ్రీనివాస్, కోయడ రాజు, బుర్ర అశోక్, బలగాని రవీందర్ గౌడ్, పి. రమేష్, ఇమ్మడి కరుణాకర్, మోడం రమేష్, శీలం భిక్షపతి, శ్రావణపల్లి రవీంద్ర చారి, వడ్లకొండ రమేష్, కుంబర్తుర్ సాయి, పి. శ్యామ్, శ్రీకాంత్, త్రిలోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భీమారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హసన్ పర్తి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జీడబ్ల్యూఎంసీ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అటికం రవీందర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాను రాయకంటి సురేష్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంగాల విక్టర్ బాబు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకపు శ్రీనివాస్ గౌడ్, గుంజె సాయికుమార్, బేతల్లి యాకయ్య, బూర శ్రీధర్ గౌడ్, కంచర్ల త్యాగరాజు, బూర రామకృష్ణ గౌడ్, నాతి సమ్మయ్య, బేతల్లి వినయ్ యాదవ్, సంగాల సరోజన, ఉప్పు ప్రభాకర్, ఉప్పు రమేష్, సంఘాల శంకర్, మెరుగోత్తు రఘు, దేవర సమ్మయ్య, ముచ్చ సుధాకర్, ఎర్రబెల్లి సంపత్ రావు, పింగిళి దేవి ప్రసాద్, కోటగిరి సమ్మయ్య, ఆరిఫ్, బిజిలి ప్రశాంత్, సంగాల డేవిడ్, పెయింటర్ రాజు (ఖన్ని), బూర రోషన్, కొండేటి హరీష్, కొట్టె ఏసోబు, కుసుమ చింటూ, సంగాల అభిలాష్, శివ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించకపోతే కేసులు

- ఇసుక ట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ తప్పనిసరి..
- వెహికల్ ఇన్స్పెక్టర్ సుందర్ నాయక్.
- రేగొండ ఎస్సై సుధాకర్.



**రేగొండ జూన్ 02 పీపుల్స్ డైరీ :** రోడ్డు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని వెహికిల్ ప్రతి ట్రాక్టర్ కి ట్రాలీకి నంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా ఉండాలని ఇన్స్పెక్టర్ సుందర్ నాయక్,రేగొండ ఎస్సై సుధాకర్,గోరి కొత్తపల్లి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి లు హెచ్చరించారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో గోరి కొత్తపల్లి మండలంలో రైతులకు ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ఇసుక నడిచాడు ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్ ఇన్సూరెన్స్ పేపర్ డ్రైవింగ్ లైసెన్స్ పేపర్లను తీసుకువచ్చి తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేయకుండా ఇసుక నడిపితే ట్రాక్టర్లు సీజ్ చేయడం జరుగుతుందని ఇసుకను భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో మాత్రమే పోయాలని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వాహనాలు నడపాలని ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగ నిర్ణయం ప్రకారం ట్రాక్టర్ ఇసుకకు మండల పరిధిలో నాలుగు వేల రూపాయలు మాత్రమే చెల్లించాలని అధికంగా ఎవరైనా ట్రాక్టర్ యజమానులు డబ్బులు అడిగితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు వాహనం నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడకంతోపాటు, పెద్ద శబ్దంతో పాటలు ప్లే చేసే ట్రాక్టర్ డ్రైవర్లను ఉపేక్షించేది లేదన్నారు. డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉండడంతోపాటు, వాహన రికార్డులు కలిగిఉండాలన్నారు. ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వాహనాలు సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు.గ్రామాల్లో నెమ్మదిగా వెళ్లాలని ట్రాక్టర్ కు ముందు భాగంలో ట్రాలీకి ఇంజన్ కు తప్పనిసరిగా నంబర్ ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. ఇసుకను ఎవరు మండల పరిధి దాటి వెళ్ళకూడదు జిల్లాలు దాటించకూడన్నారు. ట్రాక్టర్ వ్యవసాయనికి వాడే వాహనాల్లో ఇసుక తరలించారాదన్నారు.. కమర్షియల్ వాహనాల్లో తరలించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్వేతా రావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు..

# మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఏటూరు నాగారం జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు గౌ,శ్రీ,కల్వకుంట్ల.తారక రామారావుగారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి.లక్ష్మీ నరసింహారావు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ల పిలుపు మేరకు ఏటూరునాగారం మండల మరియు పట్టణ అధ్యక్షులు గడదాసు.సునీల్ కుమార్,,వీణ.ఖాజాపాషాల ఆధ్వర్యంలో. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు! జూన్ 2న ఉ,9-00గం,లకు తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుక ఆవిష్కరణ అత్యంత వైభవో పే తంగా జరుపుకోవడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు, మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎం.పీ.టీ.సీలు,పిఎసిఎస్ చైర్మన్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు మరియు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు పెద్ద సంఖ్యలు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ జండా ఆవిష్కరణ సంబరాలను విజయవంతం చేయడం జరిగింది.

# రాష్ట్రస్థాయి క్రీడాకారిణికి పుట్టినరోజు వేడుకలు



**ఏటూరు నాగారం జూన్ 2 (పీపుల్స్ డైరీ):** రాష్ట్ర స్థాయిలో ఎన్నో పతకాలు సాధించి క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి పెద్దబోయిన సంజన పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఉదయం క్రీడా ప్రాంగణం గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏటూరునాగారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ కలిసి క్రీడాకారిణి సంజనను ఆశీర్వదించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**కమలాపూర్ జూన్ 2 (పీపుల్స్ డైరీ) :**హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బస్టాండ్ కూడలిలో నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు, అనంతరం మాట్లాడుతూ వారు తెలంగాణ అవతరణ కోసం ఎంతోమంది గొప్ప వ్యక్తులు దశాబ్దాల పాటు సుదీర్ఘ పోరాటాలు చేసి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వారి ప్రాణ త్యాగాల ఫలమే ప్రత్యేక రాష్ట్రమని వారి త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫలితమే,ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ కీ చెందుతుందని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు, ఆనాడు సోనియా గాంధీపార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బిల్లు ఫలితమే ఈ తెలంగాణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డాక్టర్ మౌటం కుమారస్వామి కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి భిక్షపతి, కొండపాక మానిష్, నరేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

## నిర్వహించిన ---ఎంపీడీవో గుండె.బాబు



**కమలాపూర్ జూన్ 1 (పీపుల్స్ డైరీ):** కమలాపూర్ మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో గుండె బాబు అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం సుదీర్ఘ పోరాటం చేసిన ఎందరో అమరవీరులు ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణను సాధించుకున్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ ఎంపీడీవో గుండె బాబు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు మెంబర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను బందు చేస్తూ తీర్మానం



**కమలాపూర్ జూన్ 2 (పీపుల్స్ డైరీ ) :** కమలాపూర్ మండల పరిధిలోని నేరెళ్ల గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి జెట్టి నాగలక్ష్మి సురేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం సాధారణ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నేరెళ్ల గ్రామంలో బెల్టు షాపుల వల్ల మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రహించి సర్పంచ్, పాలకవర్గం ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు బందు చేయాలని తీర్మానించారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారికి 12.6.2026 వరకు అవకాశాన్ని కల్పిస్తూ ఇప్పటివరకు మిగిలి ఉన్న మధ్యాన్ని ఈ గడువులోపు పూర్తి చేసుకొని తదుపరి మద్యం అమ్మకాలు ఆపాలని బెల్టు షాప్ యజమానులను హెచ్చరించి తీర్మానించడం జరిగింది. ఇట్టి తీర్మానాన్ని ఎవరు ధిక్కరించిన పదివేల జరిమానా విధించడం, ఎవరైనా తీర్మానానికి విరుద్ధంగా మందు అమ్మినట్లయితే, పట్టించిన వ్యక్తికి రెండువేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి తిరుపతి, వార్డు సభ్యులు యంసాని రాజు, బాసిరి కృష్ణ, బాసిరి కృష్ణ, శివరాత్రి కిరణ్, వేల్పుల సరోజన, ముప్పు వసంత, తోట పద్మ, గోల్కొండ వసంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు




**శంకరపట్నం జూన్:02 పీపుల్స్ డైరీ:** శంకరపట్నం మండలం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ పతాకన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని అలపించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అప్పటి యూపీఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని, పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్య వస్థీకరణ చట్టం 2014 ఆమోదం పొందేలా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.

## ఉపాధి కూలీలతో ఆవిర్భావ వేడుకలు

**కూలీలకు మజ్జిగ, స్వీట్ల పంపిణి- ఎమ్మెల్సీ మధుసూదన చారి**



**భూపాలపల్లి జూన్ 02 పీపుల్స్ డైరీ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఉపాధి హామీ కూలీలతో కలిసి తెలంగాణ ఆవిర్బవ వేడుకలు జరిపారు. భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మండుతున్న ఎండల్లోనూ నిరంతరం శ్రమిస్తున్న కూలీల కష్టాన్ని అభినందిస్తూ, శ్రమజీవుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. భూపాలపల్లికి చెందిన ఓ పండ్ల వ్యాపారి తనకు అభిమానంతో అందించిన కొబ్బరి బొండాన్ని ఉపాధి పనికి మహిళా కూలీతో వచ్చిన చిన్నారికి ఆప్యాయంగా తాగించారు. ఈ దృశ్యం అక్కడి వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు.....**



**అక్కన్నపేట, జూన్ 2, ( పీపుల్స్ డైరీ ) :** అక్కన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు మండల పార్టీ అధ్యక్షులు పెసరు సాంబరాజు జాతీయ జెండా గులాబీ జెండా ఆవిష్కరించి మండల ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల చిరకాల వాంఛ అయినటువంటి స్వరాష్ట్రం సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సబ్బండ వర్గాలతో ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు వివిధ గ్రామాల నుండి పాల్గొన్నారు.

## వరి, మక్కజొన్న,కొయ్యలు కాల్చొద్దు-కొయ్యలకు నిప్పు పెట్టడంతో అగ్నిప్రమాదాలు

- అవగాహన లేకుంటే మరింత నష్టం
- రైతు సదస్సు లో ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి




**రేగొండ జూన్ 02 పీపుల్స్ డైరీ :** రేగొండ : వరి కోతలు పూర్తి కాగానే మిగిలిన వరి కొయ్యలను కాల్చడం రైతులకు ఆనవాయితీగా మా రింది. వాటిని కాల్చడం వల్ల భూసారం దెబ్బతిన్నడ మే గాకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని తెలిసినా కూడా రైతులు అదేపనిగా వరి కొయ్యలను కాలుస్తున్నారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల గాలికి, ఎండ తీవ్రతకు మంటలు అదుపులోకి రాక పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వరి కొయ్యలను పొలంలో కలియదున్నితే పంటకు మేలు జరుగుతుంది. కానీ కొందరు రైతులు వాటిని మడిలోనే తగులబెట్టి, వచ్చే పంటకు చేజేతులా ఉరి వేసుకుంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ఎంత మొత్తుకుంటున్నా కొందరు రైతులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని . గతంలో కొడవళ్లతో వరిని మొదళ్ల వరకు కోసేవారు. ప్రస్తుతం యంత్రాలు అందుబాటులోకి రావడంతో అవి 25నుంచి 30సెంటీమీటర్ల ఎత్తులో కోస్తున్నాయి. దీంతో మిగిలిన గడ్డి కొయ్యకాళ్ల రూపంలో ఉండిపోతోంది. దీన్ని తొలగించుకునే క్రమంలో రైతులు మడిలోనే తగులబెడుతున్నారు. ఇది పర్యావరణ కాలుష్యానికి దారితీస్తోందని . తాను తీసుకున్న గొయ్యిలో తానే పడ్డట్టుగా, ఈ విధానం వల్ల ప్రకృతి దెబ్బతినడమే కాకుండా అన్నదాత అన్ని విధాలుగా నష్టపోతున్నాడని . భూసారం తగ్గి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, అన్నారు. బుధవారం రేగొండ మండలం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సదస్సు లో మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు పాల్గొన్నరు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఒకప్పుడు పశువుల కోసం గడ్డిని ఆదా చేసేవారు. ఇప్పుడు పశువుల సంఖ్య తగ్గడంతో వరిగడ్డి వ్యర్థంగా మారింది. పంటల మధ్య సమయం తక్కువగా ఉండటం, కొయ్యకాళ్లను తగులబెడితే కీటకాలు, వ్యాదికారక జీవులు నశిస్తాయనే అపోహతో చాలామంది రైతులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

**దున్నితేనే బలం..వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి**

వాతావరణ కాలుష్యం పెరిగి, ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. నేలలోనే పోషక విలువలు నశించి పంటకు మేలుచేసే సూక్ష్మజీవులు చనిపోతున్నాయి. దీనివల్ల రైతులు వేసే రసాయన ఎరువులు మొక్కలకు అందే అవకాశం ఉండదు. నేలలోని సేంద్రీయ కర్బనం కార్బన్ డై ఆక్సైడ్‌గా మారి గాలిలో కలుస్తుంది. పొలంలో ఉండే ముంగిసలు, ఉడుములు, నెమళ్లు, తొండలు వంటి జీవరాసులు మ–రణిస్తున్నాయి. వరి పంట కోసిన వెంటనే కొయ్యకాళ్లను తగులబెట్టకుండా పొలంలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దున్నడం వల్ల కొయ్యకాళ్లు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. తద్వారా సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఇలా చేయడం వల్ల వేసవిలో నేలలో పగుళ్లు రాకపోవడం, తేమ ఆవిరి కావడం తగ్గి తొలకరిలో పడిన వర్షపు నీరు నేలలోకి ఇంకిపోవడం ద్వారా నేల కోతకు గురి కాకుండా ఉంటుంది. టనుంన వరి గడ్డి కావాలంటే ఆ వరి పెరుగుదలకు 19.9కిలోల పొటాషియం, 6.2కిలోల నత్రజని, 1.1కిలోల భాస్వరంతో పాటు కొంత మోతాదులో సూక్ష్మపోషకాలు అవసరమవుతాయి. కొచ్చకాళ్లను కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలన్నీ తిరిగి నేలకు చేరుతాయి. లేదా ఈ పంట అవశేషాల వ్యర్థాలను కంపోస్టు చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా తయారు చేసుకోవచ్చు. వానాకాలంలో దమ్ము చేసేటప్పుడు ఎకరానికి 50కిలోల సూపర్ పాస్పేట్ వేస్తే నేలలో మిగిలిపోయిన వరి కొయ్యలు తొందరగా కుళ్లిపోతాయి. తర్వాత నాటే వరి పంటకు నేల ద్వారా పోషకాలు అందుబాటులోకి వస్తాయి. ఈ విధానంపై ఆయా మండలాల్లో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నా పలువురు రైతులు పట్టించుకోకుండా వరికొయ్యలను కాలుస్తున్నారని రానున్న రోజుల్లో వరి మొక్కజొన్న కొయ్యలు కాలిస్తే చైనా తరహాలో రైతులకు సంబంధించిన ఫలాలు రావన్నరు.

## అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

- అమరవీరుల సేవలు మరువ లేనివి..
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- తెలంగాణ రాష్ట్ర అవతరణ జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్.



**భూపాలపల్లి జూన్ 02 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయాల్లో మంగళవారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీ–రుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారత లక్ష్యాలుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్--సిద్దిపేట జిల్లాలను కలిపే మార్గానికి శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

- ఇందుర్తి మోయతుమ్మెద వాగుపై శిథిల బ్రిడ్జి.
- రెండు జిల్లాల ప్రజలకు నిత్య సమస్యగా మారిన మోయతుమ్మెద బ్రిడ్జి
- స్థానిక మంత్రి పొన్నంపై టీఆర్పీ ప్రశ్నలు
- ప్రజావాణిలో టీఆర్పీ నాయకులు కలెక్టర్‌కు వినతి...
- త్వరలో బ్రిడ్జ్ నిర్మాణ సాధన కమిటీ ఏర్పాటుచేస్తాం..
- స్పందించకపోతే గ్రామస్థులతో కలిసి ఉద్యమం చేస్తాం...
- టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హెచ్చరిక...



**కరీంనగర్, జూన్ 02 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ శివారులో మోయతుమ్మెద వాగుపై నిర్మించబడి ఉన్న లో లెవల్ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రజలకు ప్రాణాపాయంగా మారిందని, వెంటనే హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి ఆ ప్రాంతవాసులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, కరీంనగర్ -- సిద్దిపేట జిల్లాల సరిహద్దులను కలిపే ఈ మార్గం వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు కీలక రవాణా మార్గమని అన్నారు. అయితే ప్రతి వర్షాకాలంలో మోయతుమ్మెద వాగులో వరద నీరు ప్రవహించడంతో లో లెవల్ బ్రిడ్జి పూర్తిగా మునిగిపోతూ రాకపోకలు నిలిచిపోతున్నాయని తెలిపారు. అధికారులు ప్రతిసారి వర్షాకాలం వచ్చినప్పుడు రోడ్డు మూసివేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడానికే పరిమితమవుతున్నారని, కానీ సమస్యకు శాశ్వత పరిష్కారం అయిన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంపై మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గత ఏడాది వర్షాకాలంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఈ బ్రిడ్జిని సందర్శించి, నూతన బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఏడాది గడిచినా ఎలాంటి పనులు ప్రారంభం కాకపోవడం ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. రవాణా శాఖ మంత్రి ఇలాఖాలోనే రోడ్లు, బ్రిడ్జిల పరిస్థితి అధ్వాన్నంగా ఉండడం బాధాకరమని, ఎన్నో సంవత్సరాలుగా హై లెవల్ బ్రిడ్జి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని మండిపడ్డారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మళ్లీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేసి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో, గ్రామస్థులతో కలిసి బ్రిడ్జ్ నిర్మాణ సాధన సమితి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసుకొని ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అఖిల్ పాషా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, మహిళ జిల్లా అధ్యక్షురాలు రచురి అరుణ దేవి, కార్యదర్శి ఇశ్రత్ శావాలి, జింక లావణ్య, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్షత్, టౌన్ ప్రెసిడెంట్ వేణు, ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, మండలాల అధ్యక్షులు శివరాత్రి మోహన్, బుర్ర అశోక్ నాయకులు మహబూబ్ అలీ, సోన్నాయిల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

**జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు**

- విత్తన డీలర్లకు శిక్షణ, అవగాహన, సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు..



**రేగొండ జూన్ 02 పీపుల్స్ డైరీ :** విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు తెలిపారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూపాలపల్లి డివిజన్ లోని ఏడు మండలాల విత్తన, ఎరువుల పురుగుమందుల డీలర్లకు శిక్షణ మరియు అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు హాజరై మాట్లాడారు. రాబోవు వానకాలం సీజన్ కు విధిగా విత్తన డీలర్లు విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పకుండా రసీదులు ఇవ్వాలని, రోజువారీగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని, ధరల పట్టికలు రోజువారిగా నమోదు చేయాలని ఆదేశించరు. రాబోవు వానకాలం కు ఎనమిది సన్న రకాలైన వరి విత్తనాలు బీపీటీ 5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కె ఎన్ ఎం 1638, హెచ్ ఎం టి సోనా జైశ్రీరామ్, వరంగల్ 962, వరంగల్ 44, జే జీ ఎల్ 1798, ప్రభుత్వం సూచిస్తున్నవి వాడి రైతులు దిగుబడి తో పాటుగా బోనస్ పొందవచ్చని తెలిపారు. ఇతర రాష్ట్రల విత్తనాలు గుంటూరు పురుగు మందులు అమ్మకూడదన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్, రేగొండ, భూపాలపల్లి, మొగుళ్ళపల్లి, కొత్తపల్లిగోరి, ఘనపూర్, టేకుమట్ల, మరియు చిట్యాల మండల వ్యవసాయ శాఖ అధికారులు పెద్ది వాసుదేవ రెడ్డి, సతీష్, సురేందర్ రెడ్డి, సారయ్య, ఐలయ్య, కళ్యాణి, శ్రీనివాస రెడ్డి, అన్ని మండలాల డీలర్లు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మండల అధ్యక్షులు విష్ణు..



**రేగొండ జూన్ 02 పీపుల్స్ డైరీ :**తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సూదనబోయిన విష్ణు యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు. తెలంగణ రాష్ట్రం 2014 జూన్ 2 న ఏర్పడిన సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ రెండవ తేదిన రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరుపుకుంటారని ప్రతి ఒక్కరు తెలంగాణ అమర వీరుల ఆశయ సాధనకు కృషి చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు.అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర, రాష్ట్ర సాధనలో ప్రజల పోరాటన్ని వివరించరు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి పోశెట్టి, కరాబు బాపురావు, మార్త రవి, కొమ్మిడి తిరుపతి రెడ్డి, ఎంబాడి. తిరుపతి, దండబో యిన.సుధాకర్, లక్కర్సు. నరేష్, దబ్బేట.కుమార్, జిల్లా కౌన్సిలర్ నెంబర్ మాచపాక.సతీష్, మండల ఉపాధ్యక్షుడు జవాజి. ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి నెల్లి.వేణు, మండల మండల కార్యదర్శి రాజేందర్, శక్తి కేంద్రశీ ఇంచార్జ్ గూడ.రాకేష్, బూత్ అధ్యక్షులు జోరు. వీరస్వామి, పుట్ట. రాంబాబు, తనువుల.రమేష్, కమలాకర్, మండల నాయకులు వేణు, కిషన్, తోట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ల ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

- వంగర పోలీస్ స్టేషన్ లోఉచిత వైద్య శిభిరం విజయవంతం



**భీమదేవరపల్లి జూన్ 2 (భీమదేవరపల్లి ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని,వృద్ధుల యోగక్షేమాలే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వంగర పోలీస్ స్టేషన్ ఆవరణలో "కుశలమా... మీరు బాగు న్నారా?" అనే నినాదంతో వృద్ధులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నాడు విజయవంతంగా నిర్వహిం చారు.ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,వంగర ఎస్సై దివ్య, ముల్కనూర్ ఎస్సై రాజు,ఎల్కతుర్తి ఎస్సై నర్సింహారావుల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాజిపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. "వృద్ధులు మా కుటుంబంలో గౌరవనీయులు.. మీ క్షేమం తెలుసుకోవడం మా కర్తవ్యం" అనే సంకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల నుండి కదు పేదలైన వృద్ధులను, ఒంటరిగా జీవిస్తున్న వారిని సాదరంగా ఆహ్వానించి,వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో,ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన నిపుణులైన డాక్టర్ల బృందం వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహిం చింది.వృద్ధులకు సాధారణ పరీక్షలతో పాటు కంటి సమస్యల కొరకు ప్రత్యేక పరీక్షలు, దంత సమస్యల నివారణ, ఎముకలు, కీళ్ల నొప్పుల కొరకు చికిత్స, మహిళల ఆరోగ్య సమస్యల కొరకు ప్రత్యేక విభాగం,నరాల బలహీనతలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు పంపిణిచేశారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వచ్చే వృద్ధులను మన సొంత తల్లిదండ్రులుగా భావించి,వారి పట్ల ప్రత్యేక శ్రద్ధతో, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రజల కోసం... ప్రజలతో కలిసి... ప్రజల భద్రత కోసం... నిరంతరం పనిచేసే తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు, వృద్ధులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీబీ ప్రశాంత్ రెడ్డి,సిఐ పులి రమేష్,వంగర ఎస్సై దివ్య, ముల్కనూర్ ఎస్సై రాజు, ఎల్కతుర్తి ఎస్ఐ నరసింహారావు, పోలీస్ సిబ్బంది,డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా,వైద్య నిపుణులు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో వృద్ధులు పాల్గొన్నారు.

# గట్ల నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డ్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం

**భీమదేవరపల్లి, జూన్ 02: (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామం జి.ఎస్.ఎస్.ఆర్. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు ఈ అవార్డును అందుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు సాధించిన టాప్-4 పాఠశాలల్లో ఒకటిగా గట్ల నర్సింగాపూర్ పాఠశాల నిలిచింది.ఈ అరుదైన గుర్తింపునకే ఈ అవార్డు వరించింది.ప్రముఖ సంస్థ 'కావేరి సీడ్స్' అధినేత గుండవరపు వెంకట భాస్కరరావు ఈ పాఠశాలను దత్తత తీసుకొని,కోట్లాది రూపాయల సొంత నిధులతో కార్పొరేట్ స్థాయి వసతులను కల్పించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు సొంత ఖర్చులతో పలువురు ప్రైవేట్ ఉపాధ్యాయు లను, పారిశుద్ధ్య కార్మికులను నియమించారు.విద్యార్థుల కోసం మూడు బస్సులను ఏర్పాటు చేసి, వాటికి డ్రైవర్లు, క్లీనర్లను నియమించి ప్రతి నెలా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు.భాస్కరరావు ఉ దారత వల్ల చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పాఠశాలలో చేరుతున్నారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ,వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న భాస్కరరావుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పాఠశాల సాధించిన ఈ అద్భుత విజయానికి గాను గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్,ఉప సర్పంచ్ బొడిగ శ్రీనివాస్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ అవార్డు గ్రామానికి ఎంతో గర్వకారణమని వారు కొనియాడారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అక్కన్నపేట, జూన్ 2, (పీపుల్స్ డైరీ ) :** అక్కన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవశీ సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి ఆయన మాట్లాడుతూ... అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ... తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాల స్మరిస్తూ ఈరోజు వారి పునాదుల పైన ఏర్పడిన తెలంగాణ దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కలను నిజం చేసిన ఉద్యమకారులకు, తెలం గాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు అశ్రునివాళులు.మన భాష, మన యాస గర్వంగా తలెత్తుకున్న ఈ శుభదినాన, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. మన తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి, రాష్ట్ర సమగ్ర ప్రగతికి బిజెపి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ కరుణాకంటి నరేష్ మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్, మడక రవి కుమార్, ఈరుగుదిండ్ల రాజకుమార్,నునావత్ మోహన్ నాయక్, బిజెపి పార్టీ వార్డు సభ్యులు గిరవేణి అనూష చంటి, కొండ్ల సంజీవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వేముల ప్రసాద్, సంకెసంతోష్,లాడియా రైనా నాయక్, జన్నారపూ కళ్యాణ్ విష్ణు, సలేంద్ర తిరుపతి, జంగపల్లి యాదగిరి, సంతోష్, చౌహాన్, గిరిమల్ల రాజు, వేముల శ్రీనివాస్, జిల్లా కనకయ్య,ఆవుల కుమార్, దారణ రాజు, పల్లె ప్రభాకర్ రెడ్డి,బొంకూరి రజినీకాంత్, రాయికుంట తిరుపతి, గంపల మధు, గంగుల కుమార్, దూలం మల్లేశం,మాధవరెడ్డి, తేజ సాయి, తదితరులు పాల్గొని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

# చదువులమ్మకు తోడ్పా టునందించండి!



**కోరుట్ల జూన్ 2: (పీపుల్స్ డైరీ) :** కోరుట్ల జిల్లా పరిషత్ బాలి కల ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యున్నత మార్కు లతో బాసరలో ట్రిపుల్ ఐటీ సీటుసాధించిన ఓ నిరుపేద విద్యార్థినికి పలువురు బాస టగా నిలవాల్సిన అవసరం ఏర్పడింది.చదువుకు పేదరి కం లేదని గుర్తెరిగి దీక్షగా చ దివి మొన్నటి పదోతరగతి ఫలితాల్లో 574 మార్కులు సాధించి కోరుట్ల మండలం లో ద్వితీయ స్థానంలో నిలి చింది లక్నం భానుజ్ఞ.కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అయిన భానుజ్ఞ కు బాసరలో ట్రిపుల్ ఐటీ సీటు వచ్చింది. కానీ కదు పే దరికం ఆమెను చదువుకు దూరంచేసే పరిస్థితి ఏర్ప దంతో పాఠశాల ఉపాధ్యా య బృందం ఊతమైంది. సుమారు 40వేల వరకు స మకూర్చి యునివర్సిటీలో జాయిన్ చేయడానికి సిద్ధ మైనా ఆమొత్తం ఆమె చదు వుల్ని కొనసాగించలేదు. అందుకే ఉదారత కల్గిన వి ద్యాభిమానులు, దాతలు స్పందించి ఆ అమ్మాయికి తోడ్పాటు నందించాలని పా ఠశాల యాజమాన్యం కోరు తుంది. తల్లిదండ్రుల సంపా దన అంతంత మాత్రమే కా వడంతో, ఏపూటకాపూట గ దపడమే కష్టంగా ఉన్న తల్లి దండ్రులు ఈ చదులతల్లిని ఉన్నతచదువులకు దూరం చేయకముందే దాతలు స్పందించి నేరుగా ఆ అ మ్మాయి అకౌంటికి విరాళా లు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరు తున్నారు.ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలి కలు కోరుట్ల

# శంకరపట్నం తహిశిల్దార్ కార్యాలయం లో ఆవిర్భవా వేడుకలు




**శంకరపట్నం : జూన్ 02 పీపుల్స్ డైరీ:** శంకరపట్నం మండలం లో తహిశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ. స్వరాష్ట్ర పోరాటంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి. ఉద్యమాలలో పాల్గొన్న వారందరికీ అభినందనలు. చెపుతూ ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను. స్మరిస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిత. టీపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్. వివిధ పార్టీల నాయకులు. సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

డిఎంహెచ్ వో అప్పయ్య...



**ముల్కనూర్, జూన్ 2 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య మంగళవారం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.పీహెచ్‌సీలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు, రికార్డుల నిర్వహణ, మందుల లభ్యత, అన్ని విభాగాల పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాలు, ఫార్మసీ, ల్యాబ్ తదితర సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. రాబోయే కనీసం 10 రోజులపాటు తీవ్రమైన ఎండలు ఉండే అవకాశం ఉన్నందున వడదెబ్బ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వినియోగం, ఎండలో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా ఫాలోఅప్ సేవలు, మందులు అందించాలని వైద్యాధికారిని ఆదేశించారు. 14 సంవత్సరాలు నిండి 15వ పుట్టినరోజు జరుపుకోని బాలికలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సేవల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.. ఈ తనిఖీలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న, డెమో అశోక్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు..

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ..



**హుజురాబాద్ జూన్ 02 (పీపుల్స్ డైరీ) :**హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. కిషన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మేనేజర్, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఘన సన్మానం

పాల్గొన్న బి.ఆర్.ఎస్ ము ఖ్య నాయకులు, కార్యకర్త లు



**మెట్‌పల్లి జూన్ 2:(పీపుల్స్ డైరీ) :**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సా ధన కోసం నాడు జరిగిన ఉ ద్యమంలో ప్రాణాలను సై తం లెక్కచేయకుండా చురు గ్గా పాల్గొన్న మేడిపల్లి గ్రామ ఉద్యమకారులను మంగళ వారం బి.ఆర్.ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. మెట్‌పల్లి మండలం మేడిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గ్రా మ శాఖ ఆధ్వర్యంలో ఈ కా ర్యక్రమాన్ని నిర్వహించారు.నాడు ఉద్యమ కాలంలో ముందుండి నడిచిన మేడి పల్లి బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పింజరి బొర్ర య్య,దూలూరి రాజలింగం లను ఈ సందర్భంగా శాలు వాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరిం చారు. తెలంగాణ రాష్ట్రావ తరణ కోసం వారు చేసిన పోరాటాలు, అందించిన సే వలను ఈ సందర్భంగా ప లువురు నాయకులు కొని యాడారు. నాడు ఉద్యమ సమయంలో అరెస్టులకు, కే సులకు భయపడకుండా స్వరాష్ట్ర సాధనకై పోరాడిన ప్రతి ఒక్కరూ మనకు గర్వ కారణం అని మేడిపల్లి మా జీ సర్పంచ్ పీసు తిరుపతిరె డ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో మేడిపల్లి బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్య కర్తలు గంగాధర్, సురేష్ గౌ డ్, రమేష్, శంకర్, జలంధర్ యాదవ్, మనోజ్ గౌడ్, రవి రెడ్డి, శ్రీను రెడ్డి, నవీన్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తాడికల్ గ్రామ పంచాయితీ కార్యాలయం లో ....



**శంకరపట్నం జూన్ : 02 పీపుల్స్ డైరీ :** మండలం లోని తాడికల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి దుర్గపు సుజాత తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఏగురవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హైమ ఉప సర్పంచ్ వెంగల ప్రవీణ్ మరియు వార్డు సభ్యులు సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## న్యూ శాతవాహన హైస్కూల్లో ..

**గణంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



**హుజురాబాద్ జూన్ 02 ( పీపుల్స్ డైరీ) :**హుజురాబాద్ పట్టణం ఇందిరా మార్గ్ సూపర్ బజారు లో గల న్యూ శాతవాహన ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ వకుళాభరణం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుని నివాళ్లు అర్పించారు. తెలంగాణ తల్లి పొటొకు పూల మాల వేసి అలంకరించారు. అమర వీరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

## నల్లనీటి ఎద్దడి విషయంలో పట్టణ ప్రజలందరూ సహకరించాలి

**మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ..**




**జమ్మికుంట జూన్ 2 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ ప్రజలకు ముందుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నల్ల నీళ్లు విషయంలో కొంచెం కొరత ఉన్న విషయం వాస్తవం అని తెలుపుతూ పట్టణ ప్రజలు నల్ల నీళ్లు వచ్చే సమయంలో మీరు కూడా మీయొక్క నల్ల నీళ్లు పట్టుకున్న తర్వాత నల్ల డమ్మీతో మూసివేయాలి మరియు కాలి ప్లాట్స్ లో నల్ల కనెక్షన్స్ ఉన్నచోట డమ్మీతో మూసివేయాలని అలాగే ఏ వార్డులో నీటి సమస్య ఉన్న ట్యాంకర్ తో నీటి సరఫరా చేస్తున్నాం ఎవరికైన నీటి సమస్య ఉంటే స్థానిక కౌన్సిలర్ కు గానీ మాకు తెలిపితే ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తామని దయచేసి అందరూ గమనించి సహకరించాలని తెలిపారు..

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

**సిపిఐ నియోజకవర్గం కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ.**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 2 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమకారులపై పోలీస్ కేసులై అనేక ఇబ్బందులకు గురైన ఉద్యమ కారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించక పోవడంతో అసెంబ్లీ ఎన్నికల్ల సందర్భంగా పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఉద్యమ కారులకు తగిన గుర్తింపు కల్పించి ఇంటి స్థలం,పెన్షన్, మంజూరు చేసి ఆదుకుంటామని చెప్పి 28 మాసాలు గడుస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇంకా అమలు చేయడం లేదని కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికాదని హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ అన్నారు. మంగళవారం నాడు అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ వెంటనే అమలు చేయకపోతే తెలంగాణ ఉద్యమ కారులతో ప్రజా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని జాగీర్ సత్యనారాయణ అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్,ఎండి అంకుశవలి. వలవొజు జగదీశ్వరాచారి, గుంటిపెల్లి లక్ష్మి,ఎలురి స్వాతి,రోళ్ల భాగ్య,చోక్కం ఎల్లవ్వ,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, సిపిఐ నాయకులు ఎనగందుల లక్ష్మి నారాయణ, పిట్టల మొగిలయ్య, బింగి సమ్మయ్మ,అయిలేని మల్లారెడ్డి, దొంతరబొయిన రాజవ్వ,పెద్ది నిర్మల, దొంతరబొయిన రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి బాసర ఐఐఐటీ సీటు

**హుజూరాబాద్, జూన్ 2:(పీపుల్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని హుజూరాబాద్ మండలం ఇప్పల్ నర్సింగాపూర్‌కు చెందిన విద్యార్థిని కళ్లెపు అభినయశ్రీ నిరూపించింది. ఇప్పల్ నర్సింగాపూర్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (యూపీఎస్)లో ప్రాథమిక విద్యను అభ్యసించిన ఆమె, ఇటీవల విడుదలైన బాసర ఐఐఐటీ (RGUKT Basar) ప్రవేశ ఫలితాల్లో సీటు సాధించి ప్రతిభ చాటింది.క్రాంతి కుమార్ కుమార్తె అయిన అభినయశ్రీ చిన్నప్పటి నుంచే చదువులో చురుకుదనాన్ని కనబరిచి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పటికీ తన కృషి, పట్టుదలతో అద్భుత విజయాన్ని సాధించింది. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన అభినయశ్రీ, తీవ్ర పోటీని తట్టుకుని ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) బాసర ఐఐఐటీలో ప్రవేశానికి ఎంపికైంది. ఆమె సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.తమ కుమార్తె ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో సీటు సాధించడం పట్ల తండ్రి క్రాంతి కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. బాసర ఐఐఐటీలో సీటు సాధించిన అభినయశ్రీని ఇప్పల్ నర్సింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెతో పాటు తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందనడానికి అభినయశ్రీ విజయం నిదర్శనమని అన్నారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని, ఆమె తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.భవిష్యత్తులో అభినయశ్రీ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అభినయశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు.

## వరి కొయ్యలను తగలబెట్టవద్దు -- పర్యావరణాన్ని కాపాడండి

**రైతులకు బీసీ జేఏసీ నాయకుల విజ్ఞప్తి**



**హుజురాబాద్, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ, వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల అనేక ప్రాంతాల్లో వరి ధాన్యం అగ్నికి ఆహుతై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతులు కన్నీరు పెట్టుకోవడం బాధాకరమని అన్నారు.వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వరి కొయ్యలను భూమిలో కలపడం వల్ల నేల సారవంతం అవడంతో పాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని వివరించాలని సూచించారు. అలాగే విద్యావంతులైన రైతులు తమ గ్రామాల్లోని ఇతర రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల కలిగే దుష్పరి ణామాలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, నాయకులు మావునూరి ప్రవీణ్ కుమార్, పంజాల వెంకటేశ్వర్లు, నడిగోటి రమేష్, కలకోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

- **తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ..**



**జమ్మికుంట జూన్ 2 పీపుల్స్ డైరీ :** ఎందరో అమరుల త్యాగఫలం నేటి తెలంగాణ జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గాంధీ చౌరస్తాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ కోసం అమరులైన అమరవీరులకు నివాళులర్పించి గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ముందుగా జమ్మికుంట పట్టణ ప్రజలకు యావత్ తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ నాడు విద్యార్థి నాయకుడిగా తెలంగాణ కోసం కొట్లాడి కేసులో పాలై పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగడం జరిగింది నేడు జమ్మికుంట పట్టణ ప్రజల ఆశీర్వాదంతో మున్సిపల్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరిం చుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకరంగా భావిస్తూ తెలంగాణ కోసం అమరులైన విద్యార్థులను స్మరించుకుం టూ అమరులకు నివాళులర్పించి వీరులారా వందనం అంటూ గేయాన్ని ఆలపించిన మున్సిపల్ చైర్మన్ ఈ కార్యక్రమంలో కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి,వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ,మేనేజర్ జి రాజిరెడ్డి, గౌరవ కౌన్సిలర్స్ కార్యాలయ సిబ్బంది తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు...

## జూన్ 5న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి

- **హైదరాబాద్‌లో జూన్ 5న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయండి**
- **డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి**



**జమ్మికుంట జూన్ 2 పీపుల్స్ డైరీ :** విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నా, ర్యాలీకి సంబంధించిన కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఈ రోజు జమ్మికుంట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని, వేలాది గ్రామీణ పాఠశాలల మూసివేతకు దారితీసే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల స్థాపనను విరమించుకోవాలని, జీవో నెం.25ను ఉపసంహరించుకుని ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ల సాధన కోసం విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నా, ర్యాలీలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే, ఈహెచ్ఎస్ ( ఈ హెచ్ ఎస్ ) అమలుకు సంబంధించి ఎలాంటి విధివిధానాలు రూపొందించకుండానే, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకోకుం డానే మే నెల వేతనాల నుంచి ఈహెచ్ఎస్ ప్రీమియం మినహాయించడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జమ్మికుంట మండల అధ్యక్షుడు వేణుమాధవ్, ప్రధాన కార్యదర్శి సంపత్, టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు కె. తిరుపతి, జెడ్పీహెచ్ఎస్ జమ్మికుంట ప్రధానోపాధ్యాయులు సురేష్, డీటీఎఫ్ నాయకులు ఎం. సదానందం, ఎం. శ్రీనివాస్, హరీష్ కుమార్, ప్రేమలత, పద్మ, శైలజ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు వెంటనే తగ్గించాలి

- **ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకే చెందాలి.**
- **తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్.**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 2 :**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి పేదలకే అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు.మంగళవారం నాడు అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద తెలంగాణ రాష్ట్ర12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జెండాను ఎగురవేశారు.అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి పేదలకు చెందే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.నిత్యావసర వస్తువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలు పెంచి నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం అదుపు చేయకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అధిక ధరలు తగ్గించి ప్రజలకు అందు బాటులో తేవాలని ప్రభుత్వాలను గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రోళ్ళ భాగ్య, సిపిఐ మండల నాయకులు ఎనగందుల లక్ష్మి నారాయణ,పిట్టల మొగిలయ్య,బింగి సమ్మయ్మ,అయిలేని మల్లారెడ్డి,మహ్మద్ అంకుశావలి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంటిపెల్లి లక్ష్మి,దొంతరబొయిన రాజవ్వ పెద్ది నిర్మల,చొక్కం ఎల్లవ్వ, దొంతరబొయిన రజిత తదితరులు పాల్గొన్నారు.

## చెరువు భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించాలి

- **మోగిలిపాలెం ఊర చెరువు భూమి అన్యాక్రాంతంపై టీఆర్పీ నాయకుల పరిశీలన..**
- **ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ మట్టి పోతలపై ఆగ్రహం..**
- **అధికారులకు లైవ్‌లో ఫోన్ చేసి చర్యలు కోరిన అఖిల్ పాషా...**



**కరీంనగర్ జూన్02( పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం, మోగిలిపాలెం గ్రామంలోని ఊర చెరువు భూమి అన్యాక్రాంతానికి గురవడంతో పాటు ఎఫ్‌టీఎల్ ( ఎఫ్ టి ఎల్ ) మరియు బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా మట్టి పోసి భూమిని ఎత్తు చేస్తున్నారనే సమాచారం మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్, గ్రామస్థులతో కలిసి చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా టీఆర్పీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆస్తిగా ఉన్న ఊర చెరువు భూమిని అన్యాక్రాంతం చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ చెరువు భూమిని ఆక్రమణకు గురిచేస్తూ, ఎఫ్‌టీఎల్ మరియు బఫర్ జోన్ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా మట్టి పోస్తున్నా సంబంధిత అధికారులు చూస్తూ ఊరుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. చెరువు పరిసర ప్రాంతాల్లో మట్టి పోసి భూమిని ఎత్తు చేయడంతో వర్షాకాలంలో గ్రామంలో వర్షపునీరు చెరువులోకి ప్రవేశించకుండా ఇండ్లలో చేరే అవకాశముందని తెలిపారు.అనంతరం అఖిల్ పాషా సంబంధిత అధికారులు ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ డీఈ గార్లకు లైవ్‌లో ఫోన్ కాల్ చేసి పరిస్థితిని వివరించారు. చెరువు భూమిని వెంటనే సర్వే చేయించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నిబంధనలు ఉల్లంఘించి చెరువు భూమిని ఆక్రమించినా, ఎఫ్టీఎల్ బఫర్జోన్లలో అక్రమ పద్దతిలో పత్తి పోసిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు మరియు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చెరువు భూమి పరిరక్షణ కోసం అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ముదిరాజు సోదరులు ఈ చెరువులో చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గ్రామానికి ఎంతో ఉపయోగకరమైన చెరువును కాపాడేందుకు అవసరమైతే గ్రామ ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని అధికారులకు సర్పంచ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామస్థులు మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, కార్యదర్శి ఇశ్రత్ శావాలి, మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుష్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శివరాత్రి మోహన్, నాయకులు మహబూబ్ అలీ, జింక లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అమరవీరులకు నివాళి.. లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖ

**మట్టెవాడ, జూన్ 02 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ఖిలా వరంగల్ ఖుష్‌మహల్ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డీసీపీ అంకిత్ కుమార్, డిఎఫ్.ఓ నిఖిత అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఖుష్‌మహల్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేసి జిల్లా ప్రగతి సందేశాన్ని మంత్రి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలను, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఆస్తులు, ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. అలాగే వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, డీఎఫ్‌వో నిఖిత, అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు పరిశీలించారు.



### స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల బ్యాంక్ లింకేజీ

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పీడీ మెప్మా విభాగం ద్వారా 102 స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్ల విలువైన బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. డీఆర్.డిఎ శాఖ ఆధ్వర్యంలో 4 బ్యాంక్ లింకేజీ చెక్కులను అందజేయడంతో పాటు, స్నేహ గ్రూపులకు 11 సైకిళ్లను పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లకు రూ.75 వేల చొప్పున మొత్తం 8 సబ్సిడీ చెక్కులను అందజేశారు.

### విద్య, పర్యావరణ రంగాల్లో ప్రతిభకు గుర్తింపు

డీఆర్.డిఎ శాఖ ద్వారా వయోజన విద్యకు సంబంధించిన 'ఉల్లాస్' సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందచేశారు. కాలుష్య నియంత్రణ మండలి నిర్వహించిన సమ్మర్ క్యాంపుల్లో పర్యావరణ పరిరక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ మంత్రి ప్రశంసా పత్రాలు బహుకరించారు.

### ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పత్రాల కేటాయింపు

ఇందిరమ్మ ఇండ్ల' పథకం రెండవ విడతలో ఇద్దరు లబ్ధిదారులు, అలాగే, '2 బిహెచ్.కె ఒక్కరికి ప్లాట్ల పంపిణీ'లో ఒక్కరిని లబ్ధిదారునిగా ఎంపిక చేసి కేటాయింపు పత్రాలు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సురేఖ సందర్శించారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై ఘనంగా నిర్వహించారు.

### కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.సంధ్యారాణి, వై.వి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# సబ్బండ వర్గాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్దే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అనేకమంది ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ ,చిందం రవి, ఎండి హైదర్, నిమ్మల రమేష్, రవిపాల్, లడే రాజ్ కుమార్, మామిడిపల్లి సాంబయ్య, వరదరాజు, మార్కండేయ, రఫీ ,ప్రపంచ రెడ్డి ,కట్టయ్య, వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ఫణీంద్ర

# అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేం



**గణపురం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ)లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజా పోరాటమని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. కేటీపీపీ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ వరుస విజ యాలు సాధిస్తోందన్నారు. ఉత్పత్తి సామర్థ్యం, నిర్వహణ ప్రమాణాలు, సాంకేతిక నైపుణ్యంలో సంస్థ కొత్త రికార్డులు నెలకొల్పిందని తెలిపారు. ఈ విజయాలన్నీ ఉద్యోగులు, కార్మికులు, అధికారుల సమిష్టి కృషి ఫలితమేనని కొనియాడారు. ఉద్యోగుల అంకితభావం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం వల్లే కేటీపీపీ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి విద్యుత్ ఉత్పత్తిలో కొత్త లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కేటీపీపీకి చెందిన అన్ని విభాగాల అధికారులు, ఇంజనీర్లు, అసోసియేషన్, యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**గణపురం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, పోలీస్ స్టేషన్‌లో సీఐ కరుణాకర్ రావు, రవాణా శాఖ కార్యాలయంలో సందాని, పిఎసిఎస్ లో చైర్మన్‌లు కన్నెబోయిన కుమార్ యాదవ్, గండ్ర సత్యనారాయణ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లు జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కటుకూరి రాధిక శ్రీనివాస్, కావటి రజిత రవీందర్, విడిదినేని శ్రీలత అశోక్, ఉడుత సాంబయ్య యాదవ్, పూజారి రాజేందర్, ఎలుకపెల్లి రమేష్, ఇంజపెల్లి శ్రీనివాస్, కొడారి హేమావతి ధనుంజయ్, భూక్య సమ్మయ్య, తోట రాకేష్, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, పొనగంటి మల హాల్ రావు తూర్పునూరి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త వెంకన్న, లక్కం రాములు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట శ్రీనివాస్, చెన్నూరి రమాదేవి మధుకర్, పిన్నింటి శ్రీనివాసరావు, గాజర్ల చింటూ, మామిండ్ల సాంబయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయం



**ఆత్మకూరు, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల త్యాగాలు చిరస్మరణీయ మని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా ఏర్పడిన రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, రైతులు, యువత, మహిళలు, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలని పేర్కొన్నారు. ఉద్యమకారుల పోరాటాలతో ఏర్పడ్డ తెలంగాణలో వారికి గుర్తింపు ఇచ్చే విధంగా ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. హామీలు అమలులో ఆలస్యం జరిగితే భారతీయ జనతా పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కోశాధికారి జక్కుల మహేందర్, కార్యదర్శి వజ్ర రవికుమార్, బూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి, అల్లి మహేందర్, లకిడీ నాగరాజు, నకినబోయిన రమేష్, బత్తిన రాజశేఖర్, పిట్టల స్వామి, కొలగని సుధాకర్, ఉకంటి శ్రీనివాస్ రెడ్డి, వెలదే అయోధ్య, కైలాసపతి, శ్రీకాంత్ నాయకులు, పాల్గొన్నారు.

# ఆర్టికల్ 3తోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**చిట్యాల, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అనంతరం అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల 12వ వార్డు సభ్యులు శనిగరపు మొగిలి అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షులు సరిగోమ్ముల రాజేందర్ మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మొగుళ్ళపల్లి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జాలి సునీత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సురేందర్ గౌడ్, ఎస్సై ముప్పు సురేష్,తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయాల్లో పార్టీల నాయకులు జాతీయ జండా ను ఎగరవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

**మొగుళ్ళపల్లి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని మొట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కుమారస్వామి, గ్రామ ఉప సర్పంచ్ ఆళ్ళ ముత్యంరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మహేష్, సురేందర్, శ్రీధర్, రమేష్, సునీత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఆవిర్భావ వేడుకలు

**నర్సింహులపేట, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బానోతు వెంకన్న, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక జెండావందనం నిర్వహించారు. సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సంపేట రాముగౌడ్, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం రాములు నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండావందనం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామైక్య సంఘాల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య అధ్యక్షతన మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ వాల్యా నాయక్ ఎంపీడీఓ జయశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శానిటేషన్‌కు సంబంధించిన బాడీ సోపులు డిటర్జెంట్ సోపులు హెయిర్ ఆయిల్ గ్లోవ్స్ శానిటరీ షూస్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు అంగన్‌వాడీ టీచర్లు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పాఠశాలకు మొబైల్ బ్లూటూత్ స్పీకర్ బహుకరణ

చిట్యాల, జూన్ 2 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సంబరాలలో భాగంగా మండలంలోని తిర్మలాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం మ్యాథ్స్ టీచర్ వుప్పుల రవీందర్ వారి తండ్రి కీర్తిశేషులు వుప్పుల లింగమూర్తి పై మక్కువతో తాను చదువుకున్న పాఠశాల విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఉపకరించే విధంగా సుమారు ఎనిమిది వేల రూపాయల విలువగల మొబైల్ బ్లూటూత్ స్పీకర్ ను వారి తల్లి వుప్పుల ప్రమీల సమక్షంలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగేకారి నాగరాజుకి బహుకరించి వారి దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా ధాత రవీందర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నే సురేష్ ఉపసర్పంచ్ నల్ల అశోక్ పంచాయతీ కార్యదర్శి రాజేష్ జానపద గేయ రచయిత దాసారపు నరేష్ అంగన్వాడి టీచర్స్ వార్డుమెంబర్లు పుర ప్రముఖులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభం

### ఇంటర్ ప్రభుత్వ కళాశాలల్లో సందడి



**మట్టెవాడ, జూన్ 02 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ తెలిపారు. మంగళవారం నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఆయన పాఠ్యపుస్తకాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరంలో రానున్న మార్పుల గురించి ఇంటర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయని అందులో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1272 మంది ఉండగా, ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 11 ప్రభుత్వ కళాశాలల్లో 15,274 పాఠ్యపుస్తకాలు (ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల) ఆయా కళాశాలలకు చేరవేయబడ్డాయి. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరే ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నూతన సిలబస్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలు అందచేయనున్నారు. ఈ సంవత్సరం మారిన పాఠ్యాంశాల ప్రకారం 80 మార్కులు వార్షిక పరీక్షల్లో, 20 మార్కులు అంతర్గత మూల్యాంకనం ద్వారా విద్యార్థులకు పలు ప్రయోజనాలు చేకూరనున్నాయని డిఐఈఓ వివరించారు. అధ్యాపకులు మారిన పాఠ్యాంశాలు, సిలబస్ బోధనపై పట్టు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ కుమార్, లైబ్రేరియన్ రాములు, అధ్యాపకులు మల్లారెడ్డి, మంజుల, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

### మార్క ప్రియదర్శిని,వ్యవసాయ అధికారి



**శాయంపేట, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హుస్సేన్‌పల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ అనంతరం రైతులకు రైతు రిజిస్ట్రీ, పచ్చిరొట్ట ఎరువు విత్తనాల వినియోగం, అలాగే తెలంగాణ ప్రభుత్వం సూచించిన 8 రకాల వరి వంగడాల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియదర్శిని మాట్లాడుతూ రైతులు రైతు రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అలాగే ప్రభుత్వం సిఫారసు చేసిన 8 రకాల వరి వంగడాలను సాగు చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. నీటి వసతి ఖచ్చితంగా ఉన్న రైతులు మాత్రమే స్వల్ప కాల వ్యవధి కలిగిన వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని కోరారు.పెద్ద సంఖ్యలో రైతులు హాజరై రైతు సంక్షేమం, పంటల ప్రణాళిక, భూసార పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో శాయంపేట వ్యవసాయ విస్తరణ అధికారి జోష్ణ, హుస్సేన్‌పల్లి సర్పంచ్ యెడ్ల స్వరూప సుధాకర్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కొత్త రూపు దాల్చిన ఇందిరమ్మ ఇండ్లు

## రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క



**గోవిందరావుపేట, జూన్ 2(పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ అభివృద్ధి కొత్త రూపుదిద్దుకుంటుందని, ఇందిరమ్మ ఇండ్లతో పేదవారి సొంతింటి కల సహకార మాయందని రాష్ట్ర పంచాయతీరాజ్ సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం రంగాపూర్ సర్పంచ్ మోడం సమ్మక్క, రాఘవపట్నం సర్పంచ్ కోరం రామ్మోహన్ అధ్యక్షతన గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మొదటి రంగాపూర్ గ్రామపంచాయతీలో విడత 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇండ్ల నిర్మాణాలకు,పంచాయతీరాజ్ ఇంజి నీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల నిధులతో 163 జాతీయ రహదారినుండి రాఘవపట్నం మీదుగా మేడారం క్రాస్ రోడ్ వరకు వరకు రహదారి విస్తరణతో పాటు జంపన్న వాగుపై వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు, అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాఘవపట్నం-ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రూ.4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించిన 98 ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశాలను నిర్వహించా రు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడు తూ సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబ జీవితంలో ఒక మధురమైన ఘట్టమని,పేద కుటుంబాల కు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని స్పష్టం చేశారు. జాతీయ రహదారి నుంచి రాఘవపట్నం రహదారి విస్తరణ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని, మేడారం మహా జాతరకు ఉపయోగపడుతుందని రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలతో పాటించడంలో ఎలాంటి రాజకీయ పడే అవకాశం లేదన్నారు, గృహప్రవేశానికి వచ్చిన మంత్రి దనసరి సీతక్కను ప్రధమంగా దనసరి వంశీయులు ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రిని శాలువాతో సత్కరించారు. ఇండ్లను మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం మంత్రి సీతక్కతో గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, ఎంపీ ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుక తరలిస్తే వాహనాన్ని సీజ్ చేస్తాం

### తహశీల్దార్ జాలి సునీత





**మొగుళ్లపల్లి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ట్రాక్టర్ యజమానులు తాహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయకుండా సమీప వాగుల నుండి ఇసుకను తరలిస్తే ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని తాసిల్దార్ జాలి సునీత అన్నారు. మొగుళ్ళపల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో. తహసిల్దార్ మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానులతో. మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో తాసిల్దార్ జాలి సునిత, ఎంపీడీవో సురేందర్, ఎస్సై ముప్పు సురేష్, పాల్గొన్నారు. తాసిల్దార్ జాలి సునీత మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర అవసరాల కొరకు మొగుళ్ళపల్లి మండలం నుండి ఇసుక నడిచే ట్రాక్టర్ యజమానులు, ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్, ఇన్సూరెన్స్ పేపర్, డ్రైవింగ్ లైసెన్స్ సంబంధించిన పత్రాలను తీసుకువచ్చి తహసీల్దార్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ చేయకుండా ఇసుక తరలిస్తే అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరుగుతుంది. ఇసుకను భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మాత్రమే పోయాలి, ఉదయం 7 ల తరువాతే ట్రాక్టర్ లో ఇసుక లోడ్ చేయాలి, ఎలాంటి అనుమతి లేని వాహనాలలో ఇసుక తరలిస్తే కేసు నమోదు చేయడం జరుగుతుంది. మొగుళ్లపల్లి మండలం నుండి ఇసుకను తరలించేందుకు. జిల్లా యంత్రాంగం నిర్దేశించిన ప్రకారం ఒక ఇసుక ట్రాక్టర్ ఖరీదు గోరుకొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలకి 4,వేలు రేగొండ మండలానికి 35వందలు, చిట్యాల మండలానికి 22వందలు, భూపాలపల్లి మండలానికి 35వందలు, ఘనపూర్ మండలానికి 35 వందలు టేకుమట్ల మండలానికి 2,వేలు మొగుళ్ళపల్లి మండలానికి 2వేల రూపాయలకు ఇసుక తరలించాలని ట్రాక్టర్ యజమానులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్, జాలి సునీత, ఎంపీడీఓ సురేందర్ గౌడ్, ఎస్ ఐ, సురేష్, ఆర్ఐ శివరామకృష్ణ, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ బాధితులకు చేరవేసిన పోలీసులు



**గణపురం, 02 (పీపుల్స్ డైరీ) :** పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించి బాధితులకు తిరిగి అందజేసిన గణపురం పోలీసుల పనితీరుపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బి. అశోక్ చేతుల మీదుగా బాధితుడు తన మొబైల్ ఫోన్ ను తిరిగి అందుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే... గణపురం మండల చెందిన ల్యదేళ్ల రాజమొగిలి, వెల్లంకి జగన్నాథం ఇటీవల తమ మొబైల్ ఫోన్ల ను పోగొట్టుకున్నట్లు గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు మొబైల్‌కు సంబంధించిన ఐఎంఈఐ నంబర్ సహా అన్ని వివరాలను సేకరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేశారు. కొద్ది రోజుల్లోనే మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసు లు, మంగళవారం బాధితులకు అందజేశారు. పోయిన ఫోన్ తిరిగి దొరకడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ, గణపురం పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ... ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని ట్రాక్ చేసి తిరిగి అందించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

## ప్రీ ప్రైమరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సింహులపేట, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానున్న ప్రీ ప్రైమరీ తరగతుల కోసం ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) బి. రామ్మోహన్‌రావు తెలిపారు. ఎంపీయూపీఎస్ జయపురం, వంతడుపుల, కొమ్ములవంచ, ఎంపీపీఎస్ నర్సింహులపేట, పెద్దనాగారం పాఠశాలల్లో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థులు జూన్ 3 నుంచి 6వ తేదీ వరకు మండల రిసోర్స్ సెంటర్ (ఎంఆర్సీ)లో దరఖాస్తులు సమర్పించవచ్చున్నారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హత, ఆయా పోస్టుకు ఏడో తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఎంఆర్సీ లేదా ఎంఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి సురేఖ, జిల్లా కలెక్టర్



**మట్టెవాడ, జూన్ 02 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని తూర్పు నియోజక వర్గం పరిధిలోని 21, 32వ డివిజన్లలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గద్దల స్రవంతి, కిన్నర సుశీలలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సొంత ఇంటి కల నెరవేరడం ఆనందదాయకమని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రాంరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌కు మధుసూదనా చారి పరామర్శ



**గణపురం, జున్ 02 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని కర్కపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు తోలుపునూరి లక్ష్మణ్‌ను శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి మంగళవారం పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన లక్ష్మణ్‌ను కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుటుంబ సభ్యులతో మాట్లాడిన మధుసూదనాచారి, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మెరుగైన వైద్య సేవలు పొందాలని చెప్పారు. లక్ష్మణ్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. గ్రామంలో గౌడ సంఘం అభివృద్ధి కోసం లక్ష్మణ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్న మధుసూదనాచారి, సమాజ సేవలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునుకుంట్ల వెంకటేష్ తిప్పని, రంజిత్, మూల యాకయ్య, మల్లేష్, మరగని రవి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి : ఎంఈఓ







**మొగుళ్ళపల్లి, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని ఎంఈఓ కుమారస్వామి కోరారు. సర్పంచ్ నరహరి వెంకటరెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామసభలో ఎంఈఓ హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులతో పాటు మంచి వసతులు కల్పిస్తున్నామని, ఈ సౌకర్యాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన విద్య తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్న సరిత మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని, డ్రాపౌట్స్ లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేస్తేనే విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ ఆళ్ళ ముత్యంరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ





**నర్సింహులపేట, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పెద్దనాగారం స్టేజ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కూలీలకు మజ్జిగ అందజేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో కూలీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవిబాబు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
బుధవారం, 3 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 92


# సంక్షేమం..అభివృద్ధి...సామాజిక న్యాయం.. లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

**కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా**

**ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు.. 2,01,163 మందికి కొత్తగా ఉచిత రేషన్**

**మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో రూ.303.55 కోట్ల మేర ఆదా**

**గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్**

**458 స్వశక్తి భవన నిర్మాణ పనులు, 200 పరిశ్రమలకు అనుమతులు**

**రూ.29 కోట్లతో రోప్‌వే, రూ.250 కోట్లతో అమృత్ పనులు**

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**

**ఖమ్మం, జూన్ 02 (పీపుల్స్ డైరీ) :** సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుక ల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలి యన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి నివాళులు అర్పిం చి, పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరిం చిన అనంతరం ప్రజలను ద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయా లకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.





విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తు న్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల ను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు. పాఠశాల విద్యార్థులు



ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను శకటాల ద్వారా సమర్థవంతంగా ప్రదర్శించిన అధికారులను అభినందించారు. అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన 10 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మంజూరు ఉత్తర్వులను అందజేశారు. తదుపరి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులలు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలతోనే తెలంగాణ సాధ్యం



**ఖమ్మం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్‌లో అమరవీరుల స్థూపం దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా విద్యార్థులు, న్యాయవాదులు, ఉద్యోగస్తులు, డాక్టర్లు, వివిధ ప్రజా సంఘాలు, తెలంగాణకు అనుకూలంగా ఉన్న రాజకీయ పార్టీలు పోరాటం చేస్తే గాని ఈరోజు తెలంగాణ రాలేదు. మేధావుల యొక్క మేధో మదనం తెలంగాణ రాష్ట్ర సాధనకు చాలా దోహదపడిందని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సిద్ధాంతం తెలంగాణ సాధనకు మూలం. స్వరాష్ట్రం కోసం 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఆత్మ గౌరవం కొరకు, నీళ్ళు, నిధులు, నియమకాల కొరకు అలుపెరగని పోరాటం చేస్తే గాని ఈ తెలంగాణ ఏర్పడలేదు. తొలి ఉద్యమంలో 369 మంది, మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకుంటే కానీ మనకు ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాలేదు. అంటే దాని అర్థం ఏమిటంటే త్యాగాల పునాదుల మీద ఈ తెలంగాణ ఏర్పడిందని, పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల వల్ల సిద్ధించింది. కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, తవిడి శెట్టి రామారావు, గుంతేటి వీరభద్రం, పగడాల నరేందర్, బచ్చుల పద్మాచారి, నెలవెల్లి వెంకటేశ్వరావు, షేక్ అబ్బాస్, బత్తిన మధుగౌడ్, లింగనబోయిన సతీష్, రవిచంద్ర చౌహాన్, దేవిరెడ్డి విజయ్, బాలిన భాస్కర్ రెడ్డి, దరిపల్లి వీరబాబు, మోత్కురి వేంకటేశ్వరా చారి, భుక్య శ్రీనివాస్, దరిపల్లి వీరబాబు, గోవిందు, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, కోడిరెక్క ఉమాశంకర్, గాజుల రవి కుమార్, ఆసిఫ్, బురాన్, కోటేశ్ యాదవ్, బాసాటి హనుమంతరావు, రెడ్డబోయిన వరలక్ష్మి, గ్లోరి, కమలమ్మ, ధనలక్ష్మి, స్వరూప, కోసూరి వీరబాబు, పగడాల నాగరాజు, పగడాల శీను, గాలి రాము, ఇనుప శీను, లంజేపల్లి బాబు, నార్పొంగు వెంకట్, పరికపెల్లి ఎల్లయ్య, ఎస్ కే యాకూబ్, సుందర్రావు తదితరులున్నారు.

# చరిత్రను విస్మరించిన ఏ జాతికి భవిష్యత్తు ఉండదు



ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 2 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కుని భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పట్టణ, మండల మహిళా యూత్ విభాగంతో కలిసి మొదటగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఉద్యమకారులు సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్, హరి గోపాల్ శర్మ, హరిప్రసాద్ యాదవ్ తో భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను, మండల కేంద్రమైన కరెంట్ ఆఫీస్ సెంటర్ నందు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్.హరిప్రియ నాయక్ తెలంగాణ అమరవీరుల ను స్మరించుకుంటూ. చరిత్రను విస్మరించిన ఏ జాతికి భవిష్యత్తు ఉండదని, తెలంగాణ రాష్ట్రంలో నేడు మన అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువులు ఊరికే రాలేదు అని, దాని వెనుక ఒక నాయకుడి 14 ఏళ్ల ఉద్యమ తపస్సు ఉన్నది అని గుర్తు చేశారు. పరాయి పాలకుల గుండెల్లో సింహగర్జన చేసి ఢిల్లీ పీఠం మెడలు వంచి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన కేసీఆర్ పట్టుదల రాబోయే తరాలకు ఒక దిక్సూచి అని సూచించారు. కార్యక్ర మంలో పట్టణ మండల భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ విభాగం, అనుబంధ సంఘం, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కరకగూడెం, జూన్ 02 (పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంపీడీఓ దేవ వరకుమార్ జెండా ఎగురావేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారన్నారు.అ నంతపరం ప్రజా ప్రతినిధులు అధికారులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకొని, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలెబోయిన సుజాత, సమత్ భట్టు పల్లి సర్పంచ్ కొమరం సత్యనారాయణ, ఉప సర్పంచ్ బుడగం రాము, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ యర్ర సురేష్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబశీడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య,కరకగూడెం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, హౌసింగ్ ఏ ఈ వినీత పాల్గొన్నారు.

# ఏన్కూరులో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**ఏన్కూరు, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలలో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ సంధ్య ,తాసిల్దార్ కార్యాలయంలో సిహెచ్ శేషగిరిరావు ,మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ భాగ్యశ్రీ ,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నరసింహారావు ,ఏఎంసీలో చైర్మన్ లచ్చిరాం నాయక్, సోసైటీ కార్యాలయంలో వైస్ చైర్మన్ తిరుమలరావు, పీహెచ్సీలో డాక్టర్ నాగమణి జండా ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు, పాఠశాలలో హెచ్ఎంలు జండాలు ఎగురవేశారు. తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర జాతీయ జెండాను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు గిద్దగిరి సత్యనారాయణ ఎగురవేశారు .దేవదాసు, వెంకటప్పయ్య ,సాంబయ్య, గణేష్ ,రమేష్, వెంకటేశ్వర్లు, రాంబాబు, కృష్ణ పాల్గొన్నారు.



# అమరుల ఆశయ సాధనకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** అమరుల ప్రాణ త్యాగాలకు చలించి సౌనియా గాంధీ తెలంగాణ ప్రజల కల ప్రత్యేక రాష్టం ఇచ్చిందని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు. తెలంగాణ రాష్టం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు ప్రభుత్వ ఎమ్మెల్యే కార్యాలయం, పురపాలక కార్యాలయం, మార్కెట్ యార్డ్ కార్యాలయం, సింగరేణి ఎమ్మెల్యే కార్యాలయం, ఇల్లందు పట్టణ ఐఎన్‌టియుసి కార్యాలయాల నందు నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హజరై మూడు రంగుల తివర్ణ పతాక జెండా ను అవిష్కరించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో అమరుల కుటుంబాలను గౌరవిస్తూ, ప్రభుత్వ పథకాలలో, పదవులలో సమాన గుర్తింపు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అమరుల ఆశయ సాధనకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్టం కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి అమ్మ శంకరమ్మ ప్రజా ప్రభుత్వంలో మహిళ కమిషన్ సభ్యురాలుగా అవకాశం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు పురపాలకం చైర్మెన్, వైస్ చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానెయల్, పెండేల రాజు, ఇల్లందు పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోళ్ళ సూర్యం, మండల రాంమహేష్, ఐ యాంటి యూ సి నాయకులు జగన్నాధం, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు, మాజీ పురపాలకం చైర్మెన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అనసూర్య, సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షురాలు పాయం స్వాతి, మాజీ పురపాలకం వైస్ చైర్మెన్ పులిగండ్ల మాధవరావు, జిల్లా కాంగ్రెస్ కమిటి సభ్యులు జీవి భద్రం, కో



ఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు బొల్లి రాజు, కుంజా వసంతరావు, కౌన్సలర్స్ సైదిమియా, అజ్మీర వంశీ, చిల్లా విజయ భారతి, రాధ కమల్ కోరి, రేఖ స్వరూప, గొపగాని రాజు, గందె పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మీ, నీరుడు ఉపేంద్ర, సోని భాయ్ కోరి, ఉల్లింగ విజయలక్ష్మీ, ఎండి జాఫర్, కొర్లపాటి శీవకిరణ్, చెనిగరపు శృతి, సర్పంచులు వల్లాల మంగమ్మ, మెచ్చా సాయమ్మ, నాయకులు పూనెం సురేందర్, పులి సైదులు, తాటి భిక్షం, కాకటి భార్గవ్, జనగం కోటెశ్వరరావు, చెన్నూరి శ్రీను, ఉపేందర్, టౌన్ మహిళ అధ్యక్షురాలు స్వరూప, వెంకటమ్మ, ప్రసన్న కుమార్ యాదవ్, హరినాధ్, ఈశ్వర్ నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గోన్నారు

# ఎంజెపిలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**ఏన్కూరు జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మధిరలోని మహాత్మా జ్యోతిబాపూలే (ఎర్రుపాలెం) గురుకుల కళాశాలలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

# తొలి తెలంగాణా ఉద్యమకారులకు ఘన సన్మానం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాలా రాజేందర్ తెలంగాణా తల్లికి పూలదండలువేసి పార్టీ జెండాను ఎగురావేశారు, మాజీ ఎంపిటిసి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, జాతీయ జెండాను ఎగురావేశారు. తదుపరి 1969 తొలి ఉద్యమకారులైన ఆడెపు రాంచందర్, చందా చాంద్రశేఖర్, దిండిగాలా యాదిరెడ్డి, సాధత్ అలీ, మహుమ్మద్ వహీద్, పాస్యు, ఆకుల చందర్ రావు, ఎర్రబెల్లి కిష్టయ్య, బీబి లను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సన్మానం గ్రహీతలైన ఉద్యమకారులు మాట్లాడుతూ మమ్ములను గుర్తించి సన్మానం చేయటం అదృష్టంగా భావిస్తున్నానని, కెసిఆర్ కృషి వల్లనే రాష్ట్రం సహకారం అయిందని మన రాష్ట్రంలో మనం



సంతోషంగా ఉండడానికి కేసీఆర్ కారణమని మమ్ములను సన్మానించిన భారత రాష్ట్ర సమితి ఇల్లందు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. అందరికి మిఠాయిలు పంచి మళ్ళీ మన రాష్టంలో మన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేంతవరకు ప్రతీ కార్యకర్త ప్రతినపూనాలని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు కొత్త నిబంధనలు, ధరల ఖరారు

**చిట్యాల, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** చిట్యాల మండల పరిధిలోని ఇసుక క్వారీల నుండి ఇసుక రవాణా చేసే వాహనదారులకు జిల్లా యంత్రాంగం కీలక ఆదేశాలు జారీ చేసింది. చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వసంతరావు ఎంపీడీఓ జయశ్రీ ఏఎంవిఐ తహిమ సుల్తానా ఎస్సై పోచంపల్లి సతీష్ మంగళవారం సంయుక్తంగా సమావేశం నిర్వహించి కొత్త నిబంధనలను ప్రకటించారు. పాత ఇందిరమ్మ కూపన్ల స్థానంలో తహసీల్ ఆఫీసులో నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రాక్టర్ యజమానులు తహసీల్దార్ కార్యాలయంలో ఇంజన్ నంబరు ట్రాలీ నంబరు ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో నమోదు చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్స్ కి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. కేవలం



భూపాలపల్లి నియోజక వర్గం పరిధిలో మాత్రమే రవాణాకు అనుమతి కల దని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి సాయం త్రం 6 గంటల వరకు మాత్రమే రవాణా చేయాలని ప్రభుత్వ సెలవు రోజుల్లో రవాణా పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఇసుకనుడంప్ చేయరాదు లారీ లో రవాణ చేయరాదన్నారు. నిర్ణయించిన ధరల వివరాలు ట్రాక్టర్‌కు గోరీకొత్తపల్లి మండల గ్రామాలకు రూ.4000 రేగొండ భూపాలపల్లి ఘనపూర్ మండలాలకు రూ. 3,500 చిట్యాల మండలానికి 2,200 టేకుమట్ల మొగుళ్ళపల్లి మండలాలకు రూ. 2,000 లు గా ధరలు నిర్ణయించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేసినా పత్రాలు లేకుండా రవాణా చేసినా వాహనాలను సీజ్ చేసి కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. ప్రజలు జిల్లా యంత్రాంగం సూచించిన ధరలు కంటే ఎవరైనా ఎక్కువ తీసుకుంటే పోలీస్ లకి సంచారం ఇవ్వాలని తెలిపారు.



## సీఐ వెంకటేశ్వర్లుకు ప్రభుత్వ సేవా పతకం ప్రదానం

**పినపాక, జూన్ 02,(పీపుల్స్ డైరీ) :** నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన పినపాక - ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అంకితభావం, క్రమశిక్షణతో సేవలందించిన సీఐ వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం సేవా పతకం ప్రదానం చేసింది. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేసిన సిఐ వెంకటేశ్వర్లు, ముఖ్యంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సవాళ్లను ఎదుర్కొంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక సేవా పతకంతో సత్కరించింది. ఈ సందర్భంగా సహచర పోలీసు అధికారులు, సిబ్బంది సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. విధి నిర్వహణలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ప్రభుత్వ గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



## మంత్రసానికి ఘన సన్మానం

**గణపురం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ /ప్రయివేటు రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించు కోవడం అనాదిగ వస్తున్న ఆనవాయితీ. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘణపురం మండలం గాంధీనగర్ సర్పంచ్ డా:ఇంజపెల్లి శ్రీనివాస్ మాత్రం అందరికంటే భిన్నంగా అలోచించి గ్రామ మూలాలను గుర్తు చేసుకొని మంత్రసానితనం చేసిన తూముల భూమమ్మ మేడి పెల్లి ఈశ్వరమ్మ ల సేవలు గుర్తుచేసుకొని ఈశ్వమ్మ గత కొద్ది సంవత్సరాలక్రితమే స్వర్గస్థులవగా తూముల భూమమ్మను రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి పిలిపించి భూమమ్మకు సన్మానించి. ఆమె పాదాలకు నమస్కరించి ఆశీర్వాదమ్ తీసుకున్నారు. జెండా పండుగకు హాజరైన ప్రజలు మాజీ ప్రజా ప్రతినిదులు సర్పంచ్ ఆలోచన విధానానికి ముగ్దులై సర్పంచ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బరిగెల శోభ బిక్షపతి.పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్, పాలక వర్గం సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిదులు గ్రామైక్య సంఘాలలీడర్లు సభ్యులు సిఏలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..



**ఏన్కూర్, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏన్కూర్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు మేడేపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో నగదు పెట్టి పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,500 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఏన్కూర్ ఎస్ఐ సంధ్య తెలిపారు.జూదం, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామాలు, శివారు ప్రాంతాల్లో నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ వసుందర యాదవ్ మాట్లాడుతూ, జూదం మరియు పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## అవతరణ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాలు వద్దా..?

**చిట్యాల, జూన్ 2(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలు తప్పనిసరిగా ఉండాలి అనే కనీస స్పృహ మండల వ్యాప్తంగా మంగళవారం జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కార్యక్రమాల్లో కనిపించలేదు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 3వలన చిన్న రాష్ట్రాలతో అభివృద్ధి సాధ్యమని భావించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రచనలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కాబట్టి రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు ఘన నివాళులర్పించడం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయనకు మనం ఇచ్చే గౌరవం. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం కనీస బాధ్యత. ఇలాంటి సంఘటనలు మండలంలో పూర్తిస్థాయిలో కనిపించలేదు. అంబేద్కర్ చిత్రపటాలు లేకుండా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిపిన సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని అంబేద్కర్‌వాదులు కోరుతున్నారు.

# రేగుళ్లలో గాలివాన బీభత్సం

## మామిడి చెట్టు విరిగిపడి రెండు ట్రాక్టర్లు ధ్వంసం





**కరకగూడెం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రేగుళ్ల గ్రామంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి భారీ మామిడి చెట్టు కూకటివేళ్లతో సహా విరిగిపడింది. చెట్టు కింద నిలిపి ఉంచిన రెండు ట్రాక్టర్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. లక్షల్లో ఆస్తి నష్టం జరిగింది. గోగు రమేష్‌కు చెందిన మహీంద్రా ట్రాక్టర్ చెట్టు మొదలు నేరుగా పడటంతో ఇంజిన్, బానెట్, స్టీరింగ్ సహా ట్రాక్టర్ నుజ్జునుజ్జయింది. పూర్తిగా ఉపయోగించలేని స్థితికి చేరింది.చప్పిడి ప్రశాంత్‌కు చెందిన ట్రాక్టర్ కూడా చెట్టు కొమ్మల కింద చిక్కుకుంది. ట్రాక్టర్‌కు ఉన్న పచ్చ రంగు ట్రాలీ సహా సీటు, స్టీరింగ్ భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ పూర్తిగా ధ్వంసం కాకుండా తప్పించుకుంది. ఘటన జరిగిన సమయంలో ట్రాక్టర్ల వద్ద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు విరిగిన చెట్టు కొమ్మలను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### రైతుల ఆవేదన

"ఉదయం వంద రోజుల పనులకు వెళ్లి 11 గంటలకి వచ్చి ట్రాక్టర్లు ఇక్కడ పెట్టాం. ఇంతలోనే ఇలా జరిగింది. ఒక్కో ట్రాక్టర్ లక్షల ఖరీదు చేస్తుంది. మా బతుకు ఆధారం ఇదే" అని బాధిత రైతులు వాపోయారు. ఈదురు గాలులకు తరచూ చెట్లు, విద్యుత్ స్తంభాలు పడి నష్టం జరుగుతోంది. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, నష్టపోయిన రైతులకు ప్రకృతి వైపరీత్యాల కింద పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నేతకాని కులానికి హక్కులు కల్పించాలి : జాడి శ్రీనివాస్

**కరకగూడెం, జూన్ 02 (పీపుల్స్ డైరీ) :** ఏజెన్సీ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న నేతకాని కులానికి ఏజెన్సీ చట్టాల ప్రకారం అన్ని హక్కులు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతకాని సంఘం అధ్యక్షుడు జాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కరకగూడెం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నేతకాని కులానికి చెందిన ప్రజలు తరతరాలుగా నివసిస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ భూమి, భుక్తి, విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో సరైన గుర్తింపు, హక్కులు లభించడం లేదన్నారు. తాము వలసవాదులు కాదని, స్థానిక ఆదివాసీలతో సమానంగా జీవిస్తున్నప్పటికీ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఏన్కూరులో గాలివాన బీభత్సం

## నేల కూలిన చెట్లు - స్తంభాలు

**ఏన్కూరు, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలంలో మంగళవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. ఉరుములు, మెరుపులు పిడుగుల శబ్దాలతో భారీ వర్షం రాత్రి వరకు కొనసాగింది. గాలివాన బీభత్సం మూలంగా మండలంలో పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి భారీ గాలులతో వర్షం కురవడంతో జనం భయాందోళన చెందారు. పలుచోట్ల రేకుల ఇళ్ళు ధ్వంసమయ్యాయి . విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.



# నూతన ఇంటర్న్‌లకు ఘనంగా అవగాహన



**నిజామాబాద్, జూన్ 2(పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్‌లో నూతన ఇంటర్న్‌లకు అవగాహన కార్యక్రమం నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 2026--27 సంవత్సరానికి సంబంధించిన నూతన బ్యాచ్ ఇంటర్న్‌ల కోసం అవగాహన, ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. కృష్ణ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటర్న్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్య విద్య పూర్తి చేసి ప్రజాసేవలో అడుగుపెడుతున్న ఈ దశలో బాధ్యత, క్రమశిక్షణ, వైద్య నైతిక విలువలు పాటించాలని ఆయన సూచించారు. ఆసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా. బి.వి. నాగ మోహన్ స్వాగతం పలుకుతూ, ఇంటర్న్‌లు రోగుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని, ఆసుపత్రి నిబంధనలు, విధులు మరియు వైద్య నైతికతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. శ్రీకాంత్, డా. రవికిరణ్, డా. రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాళ్లు డా. కె.జె. కిషోర్ కుమార్, డా. జె. తిరుపతి రావు, డా. విజయ్ కుమార్, డా. అరుణ రేఖ, డా. సలీం, డా. రమణ, డా. ఇమ్రాన్, డా. శివకృష్ణ తమ తమ విభాగాలలో ఇంటర్న్‌ల విధులు, బాధ్యతలు, రోగుల సంరక్షణ విధానం, అత్యవసర సేవలు, మెడికో-లీగల్ అంశాలు, వైద్య నైతిక విలువలు, ఆసుపత్రి సేవా ప్రమాణాలపై సమగ్ర అవగాహన కల్పించారు.



## పీఎస్‌లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిట్యాల, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిట్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్ పోచంపల్లి సతీష్ హెడ్ కానిస్టేబుల్స్ సురేందర్ రామ క్రిష్ణా కానిస్టేబుల్స్ అస్లామ్ రంజిత్ రాజు మరియు మహిళా కానిస్టేబుల్స్ మమత స్వాతితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు కొత్త నిబంధనలు





**ట్రాక్టర్‌కు రూ.3,500 ధర ఖరారు**
**ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకే రవాణా**
**సెలవు రోజుల్లో పూర్తి నిషేధం**
**నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాల సీజ్**
**తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ తప్పనిసరి**
**ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు అధికారుల అవగాహన**

**గణపురం, జూన్ 2 (పీపుల్స్ డైరీ) :** ఇసుక రవాణాపై ప్రభుత్వం కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు వినియోగదారులకు నిర్ణీత ధరకు ఇసుక అందించాలనే ఉద్దేశంతో రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ అధికారులు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో భాస్కర్, ఎస్ఐ అశోక్, ఏఎంవీఐ శ్రీనివాస్ పాల్గొని కొత్త నిబంధనలను వివరించారు. మండల పరిధిలో ఇసుక రవాణా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో ఇసుక రవాణాపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంటుందని తెలిపారు. ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ యజమానులు తమ వాహనాలకు సంబంధించిన ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలతో తహసీల్దార్ కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు లేని వాహనాలతో ఇసుక రవాణా చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల పరిధిలో ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ.3,500 ధరను ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. నిర్ణయించిన ధరకు మించి వసూలు చేయరాదని, అధిక ధరలు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా అదనపు మొత్తాలు వసూలు చేస్తే వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఇసుక రవాణా నిబంధనలను ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు సంబంధిత యజమానులు, డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com